# 28 ఎర్రచందనం దుంగలు పట్టివేత



ఒక కారు స్వాధీనం ముగ్గురు  దొంగల అరెస్టు.
అక్క సమాచారంతో ఆకస్మిక దాడులు.
కొమరోలు మండలం అక్క పల్లె చెరువు వద్ద గురువారం అర్ధరాత్రి తిరుపతి టాస్క్ ఫోర్స్ అధికారుల ఆకస్మిక దాడులు.
పారిపోవటానికి ప్రయత్నించిన ముగ్గురు స్మగ్లర్లు.
చాకచక్యంగా పట్టుకొని అరెస్టు చేసిన టాస్క్ ఫోర్స్ అధికారులు.

**కొమరోలు పెన్ పవర్ జూలై 19**

తిరుపతి టాస్క్ ఫోర్స్ అధికారులకు అందిన పక్కా

తరువాయి 4లో..

పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల । । నెల్లూరు



# అన్నా క్యాంటీన్‌కు మరమ్మతులు

ఆగస్టు 15న పునఃప్రారంభం కానున్న అన్నా క్యాంటీన్
ఏర్పాట్లను పరిశీలించిన ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి
ఇంతవరకు అందులో సచివాలయం






**గిద్దలూరు పెన్ పవర్ జులై 19**

గిద్దలూరు లో గతంలో తెలుగుదేశం ప్రభుత్వం పేద బడుగుల ఆకలిని తీర్చేందుకు రాష్ట్ర వ్యాపితంగా అన్నా క్యాంటీన్ లను ఏర్పాటు చేసి రూ 5 లకే భోజనం సరఫరా చేసి పేదల ఆకలి తీర్చేది ఆపథకాన్ని అప్పటి 'ప్రస్తుత శాసన సభ్యులు ముత్తు ముల అశోక్ రెడ్డి గిద్దలూరులో కూడా ఏర్పాటు చేయించారు అందు కోసం తహశీల్దార్ కార్యాలయంలో అన్నా క్యాంటీన్ భావన నిర్మాణం చేయిచ్చారు కొంతకాలం. పేద బడుగుల ఆకలి తీర్చింది కానీ 2019 వై ఎస్ జగన్మోహన్ రెడ్డి వై కా పా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది  అయితే జగన్ ప్రభుత్వం అన్నా క్యాంటీన్ ను అటకెక్కించి పేద'బడుగుల పొట్ట కొట్టింది  పేదల ప్రభుత్వం అని చెప్పుకునే వైకాపా ప్రభుత్వం ఈక్యాంటీన్ ల ఊసే ఎత్తలేదు'కాకుండా ఈ  అన్నా క్యాంటీన్ భవనం లో అప్పట్లో నూతనంగా ఏర్పాటు చేసిన సచివాలయంను రంగులు మార్చి ఏర్పాటు చేశారు ఇంత వరకు ఇందులో సచివాలయం నడిచింది కాని తిరిగి రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని వాటిని ఆగస్టు 15 నుంచే పునఃప్రారంభం చేయాలని ప్రభుత్వం భావించగా అప్పటి ఎమ్మెల్యే ముత్తు ముల ఆశోక్ రెడ్డి నే ప్రస్తుత ఎమ్మెల్యే కావటంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అన్నా క్యాంటీన్ ఏర్పాటుకు కృషి చేసారు పలితంగా ఆగస్టు 15 న గిద్దలూరు లో అన్నా క్యాంటీన్ పునఃప్రారంభం చేస్తున్నారు దీంతో ఇందులో ఉన్న సచివాలయం ఖాళీ చేసి మరోచోటికి మార్చి అన్నా క్యాంటీన్ భవనానికి మరమ్మతులు చేస్తున్నారు సచివాలయం వున్నా భవనం చుట్టూ పిచ్చి మొక్కలు బలిసి పోయాయి కాకుండా టెయిల్స్ కూడా

తరువాయి 4లో..

తెరుచుకోని గ్రామ

# సచివాలయ ప్రధాన గేటు



కొమరోలు పట్టణంలోని వీధులలో నిలిచిపోయిన పారిశుధ్యం పనులు.
ఉదయం 10:30 వరకు కూడా తాళం తీయకపోవడంతో బయట రోడ్డుపై వేచి ఉండవలసిన సచివాలయ సిబ్బంది.
సమాచారం అందుకొని సచివాలయ కార్యదర్శితో హడావిడిగా తాళం తీయించిన అధికారులు. -సహాయ నిరాకరణ చేస్తున్న టెండర్ పారిశుద్ధ్య కార్మికులు.
విధులను చేపట్టేందుకు వచ్చిన స్వచ్ఛభారత్ కార్మికులకు లభించని ట్రాక్టర్లు, చెత్త సేకరణ  వాహనం, రిక్షాలు.
నిరాశగా వెనుతిరిగిన స్వచ్ఛభారత్ కార్మికులు.

**కొమరోలు పెన్ పవర్ జూలై 19**

కొమరోలు గ్రామ సచివాలయాల ప్రాంగణానికి గల ప్రధాన గేటుకి వేసిన తాళం శుక్రవారం ఉదయం 10:30 వరకు కూడా తెరువకపోవడంతో పట్టణంలో

తరువాయి 4లో..



# ఏ రోడ్లు చూసిన ఏముంది గర్వకారణం

కొద్ది పాటి
వర్షానికే
జలమయ మైన
గిద్దలూరు రోడ్లు
ఏ రోడ్డు చూసినా
మోకాళ్ళ లోతు నీళ్లు





**గిద్దలూరు పెన్ పవర్ జులై 19**

ఏపాటివర్షం కురిసిన పట్టణం లోని పలు రోడ్లు జల మయమై ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి  పట్టణం లో సరైన డ్రైనేజి వ్యవస్థ లేక పోవడంతో ఏపాటివర్షం కురిసినా ఎక్కడి నీరు అక్కడే రోడ్ల పై నిలిచి పోతున్నాయి  దీంతో పాటి ఎక్కడెక్కడి మురుగు కొట్టుకు రావవటం వల్ల ప్రజలు

తరువాయి 4లో..

# మహిళాల భద్రత..
# స్టేషన్ల పనితీరును మరింత మెరుగుపరుస్తా...



జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్..
ఒంగోలు మహిళా పోలీస్ స్టేషన్, 2వ పట్టణ,ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లను ఆకస్మికంగా తనిఖీ..
పెండింగ్  కేసులపై అధిక దృష్టి సారించి త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలి..
కేసుల దర్యాప్తులో ప్రత్యేక టీంలుగా ఏర్పడి  ఛేదించాలి..

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,19**

ఒంగోలులో ఉన్న మహిళ పోలీస్ స్టేషన్ మరియు ఒంగోలు 2వ పట్టణ,ట్రాఫిక్ పోలీసు స్టేషన్ లను శుక్రవారం జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర సందర్శించారు. పోలీస్ స్టేషన్ లలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది యొక్క వివరాలు అడిగి

తరువాయి 4లో..

వర్షాలు అధికమై వరద వస్తే ప్రజలు సురక్షిత

# ప్రాంతాలకు తరలిరావాలి

జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల జులై 19 :**

బాపట్ల జిల్లా  కొల్లూరు మండలం కృష్ణా నది అరవింద వారధి, పెసర్లంక, చిలుమూరులంక, సుగ్గనలంక, పెద్దలంక, చింతర్లంక గ్రామాల్లో జిల్లా కలెక్టర్ శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. వరద ప్రమాదానికి గురయ్యే గ్రామాలలో ప్రజలతో మాట్లాడారు. గత అనుభవాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వరద ముంపు, విపత్తు రాకముందే ప్రజలు అప్రమత్తం కావాలని సూచించారు. లంక గ్రామాలలోని ప్రజలంతా అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం విపత్తు నిర్వహణపై జిల్లా అధికారులతో కొల్లూరు మండలం ఎంపీడీవో కార్యాలయంలో కలెక్టర్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ప్రజల ప్రాణాలు చాలా విలువైనవని, ఎవరికి ఎలాంటి హాని జరగరాదని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. కృష్ణానది లంక గ్రామాలకు ముంపు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధిక వర్షాలు కురుస్తాయని ప్రకటనతో కృష్ణా నది ప్రకాశం బ్యారేజీలోకి వరద నీరు

తరువాయి 4లో..

మూడవ పేజీ తరువాయి

# ఏ రోడ్లు చూసిన ఏముంది గర్వకారణం



ఇబ్బందులపాలౌతున్నారు డ్రైనేజి లు ఆక్రమణలకు గురికావడంతో ఈఇబ్బందులు తప్పటం లేదు గత రెండు మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి పలితంగా రోడ్లపై నీరు ఇంకిపోక మురుగుగా మారి దోమల ఉత్పత్తికి నిలయాలుగా మారిపోతున్నాయి రాత్రి వేళల్లో దోమల బారిన పడి తెల్లారి ఆసుపత్రి పాలౌతున్నామని ప్రజలు వాపోతున్నారు అధికారులు స్పందించాలని కోరుతున్నారు నగరపంచాయతీ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాల పక్క సందు పాండు రంగారెడ్డి నగర్ అంకాలమ్మ వీధి ఖశెట్టి వారి వీధి పాత సత్యనారాయణ టా కీస్ రోడ్డు పాముల పల్లి రోడ్డు లో అట్లే ఆర్టీసీ బస్టాండ్ పక్కన నూతనంగా నిర్మించిన కాలనీల్లో ఈ ఇబ్బందులు తప్పటం లేదు.

# అన్నా క్యాంటీన్‌కు మరమ్మతులు

ఊడిపోయాయి ఎలక్ట్రానిక్ పనులను చేస్తున్నారు. ఈమరమ్మత్తు పనులను అశోకరెడ్డి సోదరుడు ముత్తుముల కృష్ణకిషోర్ శుక్రవారంనాడు పరిశీలించి తగు సూచనలను చేశారు ఆమేరకు మరమ్మత్తు పనులు శరవేగంగా చేస్తున్నారు సరిగ్గా ఐదు సంవత్సరాల క్రితం అన్నా క్యాంటీన్ ను ప్రారంభించి శాసన సభ్యులు అశోకరెడ్డి నే తిరిగి అన్నా క్యాంటీన్ ను పునఃప్రారంభం చేయనున్నారు ఇది విశేషం.

# తెరుచుకోని గ్రామ సచివాలయ ప్రధాన గేటు



పారిశుద్ధ పనులు చేసేందుకు వచ్చిన స్వచ్ఛభారత్ కార్మికులకు చెత్త సేకరణ వాహనాలు లభించకపోవడంతో వారు నిరాశగా వెనుతిరగవలసి వచ్చింది. దీనితో కొమరోలు పట్టణంలో గత రెండు రోజులుగా పారిశుధ్య పనులు నిలిచిపోయాయి. ఇక ప్రధాన గేటు తాళం తీయకపోవడంతో మూడు గ్రామ సచివాలయాల సిబ్బంది ఉదయం 10:30 వరకు కూడా రోడ్డుపైన వేచి ఉండవలసి వచ్చింది. అందిన వివరాల మేరకు కొమరోలు గ్రామపంచాయతీలో చెత్త సేకరణ చేసి పారిశుధ్యం పనులు నిర్వహించేందుకు రెండు ట్రాక్టర్లు, ఒక చెత్త సేకరణ వాహనం, మరో మూడు రిక్షాలను ఉపయోగిస్తున్నారు. వాటిని సాయంత్రం గ్రామ సచివాలయాల ప్రాంగణంలో ఏర్పాటు చేసేవారు. ఆ మేరకు ప్రతిరోజు 5 గంటలకు పారిశుద్ధ కార్మికులు వాటిని తీసుకొని పారిశుధ్య పనులకు వెళ్లేవారు. సాయంత్రం మళ్ళీ గ్రామ సచివాలయాల ప్రాంగణంలోనే నిలువ ఉంచేవారు. గత రెండు రోజుల క్రితం వరకు గ్రామ సచివాలయాల ప్రాంగణం ప్రధాన గేటు తాళం టెండర్ పై పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుని వద్ద ఉండేది. అతడు ఉదయం 5 గంటలకే ప్రధాన గేటు తాళం తెరిచి చెత్త సేకరణ వాహనాలను కార్మికులకు అందజేసేవాడు. అయితే తమకు వేతన బకాయిలు చెల్లించలేదనే కారణంగా గ్రామపంచాయతీలో టెండర్ల పై పనిచేస్తున్న కార్మికులు గత రెండు రోజులుగా సహాయ నిరాకరణ చేస్తున్నారు. దీనితో వారికి కేటాయించిన వీధులలో పారిశుధ్య పనులు నిలిచిపోయాయి .అయితే ఈ నెల రెండవ తేదీ నుంచి సమ్మెబాట పట్టిన స్వచ్ఛభారత్ కార్మికులకు అందవలసిన 20 నెలల వేతన బకాయిలలో 10 నెలలపాటు వేతన బకాలు చెల్లించడంతో వారు గత పది రోజులుగా విధులలో చేరి పనులు నిర్వహిస్తున్నారు. అయితే టెండర్ల పై పనిచేస్తున్న కార్మికులకు అందువలన వేతన బకాయిలు సంబంధిత అధికారులు చెల్లించకపోవడంతో వారు గత రెండు రోజులుగా విధులను బహిష్కరించి సహాయ నిరాకరణ చేస్తున్నారు. కొమరోలు గ్రామ పంచాయతీ కార్యదర్శి కావడి సురేష్ కుమార్ అనారోగ్య కారణంగా ఈనెల 31వ తేదీ వరకు సెలవు పెట్టారు .తాము విధులను బహిష్కరిస్తున్నట్లుగా ప్రకటించిన టెండర్ పారిశుధ్య కార్మికులు తమ వద్దనున్న గ్రామ సచివాలయాల ప్రధాన గేటు తాళంను సురేష్ కుమార్ కు అందజేశారు. ఆయన గురువారం కొమరోలు కు వచ్చి తన కార్యాలయానికి సంబంధించిన రికార్డులను సంబంధిత అధికారికి అందజేసి, ప్రధాన గేటు తాళం చెవిని కూడా ఆయనకు అప్పగించి వెళ్లారు. దీనితో శుక్రవారం ఉదయం 10:30 వరకు కూడా సచివాలయాల ప్రధాన గేటు తెరువ బడలేదు. ప్రతిరోజు వలె ఉదయం 5 గంటలకు కార్యాలయాల వద్దకు చేరుకున్న స్వచ్ఛభారత్ కార్మికులు చెత్త సేకరణ వాహనాల కొరకు ప్రయత్నించారు. అయితే అవి ప్రధాన గేటు లోపల ఉండి పోవడంతో వారు 8 గంటల వరకు చూసి నిరాశగా వెనుతిరిగి వెళ్లారు. గురువారం మొహరం పండుగ సందర్భంగా పారిశుద్ధ కార్మికులు వీధులలో పర్యటించలేదు. ఇక శుక్రవారం కూడా చెత్త సేకరణ వాహనాలు లభించకపోవడంతో పారిశుద్ధ కార్మికులు వీధులలో పర్యటించలేదు. దీనితో వీధులలోని ఇళ్లలో చెత్త చెదారం నిల్వ ఉండిపోయింది .ఇక ఉదయం పది గంటలకు విధులకు హాజరయ్యేందుకు గ్రామ సచివాలయాల సిబ్బంది కార్యాలయం వద్దకు చేరుకోగా, ప్రధాన గేటుకు తాళం వేసి ఉండటంతో వారు బయట నిలబడి వేచి ఉండవలసి వచ్చింది. అయితే సమాచారం అందుకున్న సంబంధిత అధికారి తన వద్ద ఉన్న ప్రధాని గేటు తాళాన్ని గ్రామ సచివాలయ కార్యదర్శి స్వర్ణలతకు అందజేయగా, ఆమె 10:30 గంట సమయంలో గేటు తాళం తీశారు. దీనితో సిబ్బంది లోపలికి ప్రవేశించి విధులలో నిమగ్నమయ్యారు. అయితే ప్రధాన గేటుకు వేసిన తాళం ఉదయం తీయకపోవడంతో పట్టణంలో చెత్త సేకరణ వాహనాలు తిరగక ప్రజలు ఇబ్బందులకు అసౌకర్యాన్ని గురయ్యారు. ఇలాంటి పరిస్థితి మరొకసారి తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# 28 ఎర్రచందనం దుంగలు పట్టివేత




సమాచారం మేరకు అధికారులు గురువారం అర్ధరాత్రి కొమరోలు మండలం అక్కపల్లి చెరువు వద్ద చాలా చక్కగా వ్యవహరించి 28 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ఆ సందర్భంగా ఎర్రచందనం దుంగలను తరలించేందుకు సిద్ధంగా ఉన్న ఒక కారును స్వాధీనం చేసుకొని ,అందుకు సంబంధించిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు. తిరుపతి జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు అందించిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ .పి శ్రీనివాస ఆధ్వర్యంలో డీఎస్పీ చెంచు బాబు సూచనల మేరకు కడప సబ్ కంట్రోల్ ఆర్చిరంజీవులు ఆర్ఎస్ఐ నరేష్ లతో కూడిన బృందం అటవీ సిబ్బంది సహకారంతో గురువారం కొమరోలు మండలం వైపు ప్రయాణించి ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్స్ తనిఖీ చేస్తూ ముందుకు సాగారు. అందిన పక్క సమాచారం మేరకు గురువారం అర్ధరాత్రి ప్రకాశం టెరిటోరియల్ ఫారెస్ట్ డివిజన్, బేస్తవారిపేట రేంజి ,తాటిచెర్ల సెక్షన్, నల్లగుంట్ల అటవీ బీట్ పరిధిలోని అక్కపల్లె చెరువు వద్ద కు చేరుకున్నారు. అయితే అక్కడ ఒక కారు ఆగి ఉండటాన్ని గమనించారు. సదరు కారులో దొంగలు ఎర్రచందనం దుంగలను లోడ్ చేస్తున్నట్లుగా కనిపించారు. అప్పటికే 17 దుంగలను కార్లో లోడ్ చేయగా ,మరో పదకొండు దుంగలు నేలపై కనిపించాయి. స్మగ్లర్లను పట్టుకునేందుకు ప్రయత్నించగా టాస్క్ ఫోర్స్ అధికారుల రాకను గమనించిన స్మగ్లర్లు పారిపోవడానికి ప్రయత్నించారు. అయితే అప్పటికే పథకం ప్రకారం చుట్టూ సిబ్బందిని ఏర్పాటు చేయడంతో ముగ్గురు స్పందనలు పట్టుబడ్డారు .ఆ మేరకు వారిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు. అక్కడే ఉన్న కారును ,28 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వారిలో ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణానికి చెందిన పేరం రామరాజు, సంచర్ల పంచాయతీ రామేశ్వరం గ్రామానికి చెందిన రాచకొండ రామయ్య ,కృష్ణం శెట్టి పల్లె మండలానికి చెందిన షేక్ ఖాసింలుగా గుర్తించారు. పేరం రామరాజుకు తమిళనాడుకు చెందిన ఎర్రచందనం స్మగ్లర్లతో సంబంధాలు ఉన్నట్లుగా టాస్క్ ఫోర్స్ అధికారుల విచారణలో వెల్లడయింది .సదరు కేసును తిరుపతి ట్రాన్స్ఫోర్స్ పోలీస్ స్టేషన్లో నమోదు చేయగా, సిఐ సురేష్ కుమార్ దర్యాప్తు చేస్తున్నట్లుగా టాస్ఫోర్స్ అధికారులు తెలిపారు. ఇటీవల కొమరోలు మండలం చింతలపల్లి పంచాయతీలోని మలికేపల్లి గ్రామం వైపు నుంచి టాటా ఏసీ వాహనంలో తరలిపోతున్న ఎర్రచందనం దుంగలను తిరుపతి టాస్క్ ఫోర్స్ అధికారులు కొమరోలు పట్టణానికి వెలుపల ఉన్న సింగర పల్లి క్రాస్ రోడ్డు వద్ద గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్న ఉదంతం పాఠకులకు విధితమే.

## మహిళాల భద్రత..

# స్టేషన్ల పనితీరును మరింత మెరుగుపరుస్తా...








తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్లో పలు రికార్డులను, పిర్యాదులు, రిసెప్షన్ బుక్, జనరల్ డైరీ మరియు పలు రిజిస్టర్ లను పరిశీలించారు.అనంతరం పోలీస్ స్టేషన్ లలోని గదులు, చుట్టు ఉన్న పరిసరాలను పరిశీలించారు.పోలీస్ స్టేషన్ లో మ్యాన్ పవర్ అవసరతను, మౌలిక సదుపాయాల ఏర్పాట్లు మరియు ఇతర సమస్యల గురించి అడిగి తెలుసుకొని పలు సూచనలు తెలియచేసినారు.పోలీస్ స్టేషన్ లోనే ఉన్న పిర్యాదుధారులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి యొక్క సమస్యను అడిగి తెలుసుకొని వారి యొక్క సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు.పోలీస్ స్టేషన్ లో నమోదైన వివిధ కేసులను సమీక్షించి ఆయా కేసుల నమోదు,దర్యాప్తు మరియు పెండింగ్ కేసుల గురించి ఆరా తీశారు.దర్యాప్తులో ఉన్న కేసుల పురోగతి గురించి మరియు తదితర విషయాలు గురించి అడిగి తెలుసుకొని, పెండింగ్ కేసులపై దృష్టి సారించి త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని,నేర దర్యాప్తులో ప్రత్యేక టీంలుగా ఏర్పడి కేసులను ఛేదించాలన్నారు. గంజాయి మరియు మాదక ద్రవ్యలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని,నేరాలు కట్టడి చేయాలన్నారు.స్టేషన్ కు వచ్చే మహిళా ఫిర్యాదుదారులతో మర్యాదగా నడుచుకోవాలని, అంకితభావంతో, మానవతాదృక్పదంతో పనిచేయాలని,పిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.మహిళల భద్రత, రక్షణ కోసం పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు మహిళా పోలీస్ లు అహర్నిశలు పనిచేయాలని సూచించారు.స్టేషన్ లో వివిధ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని,విధుల పట్ల అంకితభావంగా ఉంటూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలన్నారు.పోలీసు స్టేషన్ కు ఫిర్యాదు చేయుటకు వచ్చే ఫిర్యాదులుదారులు పట్ల మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి యొక్క సమస్య తెలుసుకొని వెంటనే విచారణ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఎస్పీ సూచించారు.జిల్లా ఎస్పీ వెంట ఎస్ బి సిఐ రాఘవేంద్ర, ఒంగోలు టూ టౌన్ సిఐ జగదీష్ మరియు సిబ్బంది ఉన్నారు.

## వర్షాలు అధికమై వరద వస్తే ప్రజలు సురక్షిత

# ప్రాంతాలకు తరలిరావాలి



చేరితే దిగువకు విడుదల చేసే అవకాశం ఉందన్నారు. నీరు అధికమైతే ఆరు లంక గ్రామాలలోని 14 ఆవాస ప్రాంతాలకు నీరు చేరుతాయన్నారు. ప్రస్తుతం 56 బోట్లు, 100 మంది గజ ఈతగాలను సిద్ధంగా ఉంచామన్నారు. ఎన్ డి ఏ సిబ్బందిని సిద్ధం చేసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లంక గ్రామాల వద్ద పడిన గండి పూడ్చడానికి తాత్కాలిక, ప్రణాళిక శాశ్వత ప్రణాళికను రూపొందించి తక్షణమే నివేదిక పంపాలన్నారు. అధిక వర్షాలతో లంక గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. అంటు వ్యాధులు ప్రభలకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. విపత్తు నిర్వహణ సామగ్రి సమకూర్చుకోవాలన్నారు. విద్యుత్ అంతరాయం ఏర్పడితే సమస్యలు తలెత్తకుండా జనరేటర్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. మూడు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఆయా గ్రామాలలో బ్లీచింగ్ పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. తాగునీటి సమస్య రాకుండా నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ప్రాణ, ఆస్తి, పశు నష్టం జరగకుండా అధికారులు ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. రహదారులకు అడ్డంగా చెట్లు కూలినా, గోడలు కూలిపోతే తక్షణమే తొలగించడానికి సహాయక చర్యలకు అవసరమైన యంత్రాలు మండల కేంద్రాల్లో సిద్ధంగా ఉంచాలన్నారు. సురక్షిత ప్రాంతాలకు ప్రజలను తరలించడానికి అవసరమైన వాహనాలు ముందుగా ఏర్పాటు చేసుకోవాలని ఆయన చెప్పారు. ప్రకాశం బ్యారేజ్ కి 12 అడుగులకు వరద నీరు మించితే నాలుగు లక్షల క్యూసెక్కుల నీరు విడుదలయ్యే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో మొదటి హెచ్చరికగా భావించి గ్రామస్తులు బయటకు రావడానికి సిద్ధంగా ఉండి అధికారులకు సహకరించాలన్నారు. నీటి ప్రవాహం పెరిగే కొద్దీ లంక గ్రామాలలో విస్తృత ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించారు. వరద విపత్తు నేపథ్యంలో అనుబంధశాఖల అధికారులంతా అందుబాటులో ఉండాలన్నారు. పునరావాస కేంద్రాలలో మంచి భోజనం ఏర్పాటు చేయడానికి నిత్యవసర సరుకులు, గ్యాస్ సిలిండర్లు ముందుగా నిల్వ చేసుకోవాలన్నారు. అధికారులు అజాగ్రత్తతో ఉండరాదని హెచ్చరించారు. ఎక్కడ ఏ సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, రేపల్లె ఆర్డిఓ హేలా షారోన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా దర్శి జనసేన పార్టీ ఇంచార్జ్ గరికపాటి వెంకట్, కనిగిరి ఇంచార్జ్ వరి కూటి నాగరాజు





**దర్శి,పెన్ పవర్ జులై 19**

జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా దర్శి జనసేన పార్టీ కార్యాలయంనందు దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ గరికపాటి వెంకట్ ఆహ్వానం మేరకు విచ్చేసిన కనిగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వరికూటి నాగరాజు ని శాల్వాతో సత్కరించడం జరిగింది. ఆ తర్వాత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి పూర్తి స్థాయిలో నాయకులకు మరియు కార్యకర్తలకు తెలియజేసి దర్శి నియోజకవవర్గం గురించి రాష్ట్ర స్థాయి లో తెలిసే విధంగా సభ్యత్వాల భారీగా జరగాలిని వెంకట్ గారు పార్టీ శ్రేణులను కోరారు. ముండ్లమూరు మండలం ఈదర గ్రామంలో ప్రమాదవశాస్తూ గాయపడిన తోట సుబ్బారావు అనే వ్యక్తికి దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ గరికపాటి వెంకట్ మరియు వరికూటి నాగరాజు ప్రమాదభీమా చెక్కును అందజేసి మీకు అండగా జనసేన పార్టీ వుంటుందని భరోసానిచ్చారు. ఇటివల అనారోగ్య కారణంగా మృతి చెందిన జనసేన పార్టీ ప్రముఖ కార్యాకర్త షైక్ ఇర్షాద్ కుటుంబానికి జనసేన పార్టీ అండగా వుంటుందని తెలియజేసి, ఇర్షాద్ సతీమణి కి ప్రభుత్వ రంగంలో ఉద్యోగం వచ్చే విధంగా చూస్తానని గరికపాటి వెంకట్ హామిచ్చారు.

# వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు

## వేగంగా వ్యాప్తి చెందుతాయి -డాక్టర్ షేక్ సుమయ

**గిద్దలూరు పెన్ పవర్ జులై 19**



గిద్దలూరు పట్టణంలో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ సుమయ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ సుమయ మాట్లాడుతూ సకాలంలో సరైన నివారణ చర్యలు తీసుకోకపోతే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వేగంగా వ్యాప్తి చెందుతాయని ప్రస్తుతం వర్షా కాలం దృష్ట్యా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వర్షపు నీరును 'ఇంట్లో నీటిని ఎక్కువగా నిలువ ఉండకుండా చేయాలని చేతులు ప్రతిరోజు పరిశుభ్రంగా కడుకోవాలని పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన వ్యాధులను నివారించవచ్చని జ్వరాల పట్ల అజాగ్రత్త వహించవద్దని డయేరియా పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని వర్షాకాలంలో చికున్‌గున్యా, డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఎక్కువన్నారు. ప్రజలు సురక్షితంగా ఉంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, జ్వరం ఎక్కువరోజులపాటు ఉంటే తప్పనిసరిగా వైద్యులను సంప్రదించాలన్నారు . అవసరమైన మందులను స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో' ఆశా వర్కర్ల వద్ద అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ రంగనాయకులు, సూపర్వైజర్ సుధారాణి, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువులో రాణించాలి

పొదిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తారవాణి






**పొదిలి, పెన్ పవర్ జూలై 19**

విద్యార్థులు చదువులో రాణించడం ద్వారా ఉన్నత స్థానాలకు ఎదగాలని పొదిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తారవాణి చెప్పారు శుక్రవారం నాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాల పంపిణీ జరిగింది ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ తార వాణి మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు విద్యార్థి దశలో ఎటువంటి పొరపాట్లు జరిగినా, అందువల్ల బంగారం లాంటి భవిష్యత్తు పాడైపోతుందని ఆమె హెచ్చరించారు విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్యలో రాణించడం ద్వారా ఉన్నత స్థానాలకు చేరుకొని తమ తల్లిదండ్రుల ఆశలు ఆశయాలను సఫలం చేయాలని ప్రిన్సిపాల్ తారవాణి సూచించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కాటూరి వెంకట నారాయణ ప్రతాప్, గునుపూడి భాస్కర్, షేక్ జిలాని భాష, మీగడ ఓబుల్ రెడ్డి, ముల్లా కుద్దూస్, షేక్ గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వైద్య అధికారికి తీవ్ర గాయాలు

పల్నాడు జిల్లా నుండి వస్తుండగా అదుపు తప్పినకారు





**గిద్దలూరు పెన్ పవర్ జూలై 19**

రాచర్ల మండలం చెర్లోపల్లి గ్రామ సమీపంలోని అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై గిద్దలూరు వస్తున్న ఓ కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న పొలాలలో బోల్తా పడ్డ సంఘటన గురువారం రాత్రి 11 గంటల సమయంలో జరిగింది. ఈ సంఘటనలో గిద్దలూరు కు చెందిన ప్రముఖ వైద్యులు బి రంగారావు తీవ్రంగా గాయపడ్డాడు. తీవ్రంగా గాయపడ్డ డాక్టర్ రంగారావును గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు వైద్యశాలకు తరలించారు. గిద్దలూరు కు చెందిన డాక్టర్ రంగారావు ప్రస్తుతం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయ అధికారిగా పల్నాడు జిల్లా నరసరావుపేటలో విధులు నిర్వహిస్తున్నారు ఆయన స్వగ్రామం అయిన గిద్దలూరుకు వస్తున్నారు ఈసమయంలో రోడ్డు ప్రమాదం జరిగింది. రోడ్డు ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## పేద విద్యార్థి చదువులకు సూర్య శ్రీ ట్రస్ట్ ఆర్థిక సాయం..

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,19**

ఒంగోలు కబాడీపాలెంకు చెందిన కట్టె పోగు సుసన్న తండ్రి అనారోగ్యంతో చనిపోయాడు. తల్లి ఇద్దరు చెల్లెలు ఉన్నారు. నారాయణ జూనియర్ కాలేజీలో ఇంటర్ సెకండియర్ సుసన్న చదువుతున్నాదని, చదువులో మంచి ప్రతిభ కనబరిస్తుందాని అనారు. కాలేజీ ఫీజు మరియు పుస్తకాలు కొనే ఆర్థిక స్తోమత లేక సూర్య శ్రీ ట్రస్ట్ సెక్రటరీ షేక్ సర్దార్ భాష కి సంప్రదించారు. స్పందించి దాత సహకారంతో కాలేజీ ఫీజు పుస్తకాల నిమిత్తం 20000 రూపాయలు ట్రస్టు కార్యాలయం నందు ట్రస్ట్ చైర్ పర్సన్ సయ్యద్ షహనాజ్ చేతుల మీదగా అందజేశారు .ఈ సందర్భంగా ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ చదువుకు పేదరిక అడ్డు రాకూడదని ఎందరో విద్యార్థులను సూర్యశీ ట్రస్ట్ ఆర్థికంగా అండగా నిలిచిందని కొనియాడారు. ట్రస్ట్ సెక్రటరీ షేక్ సర్దార్ భాష మాట్లాడుతూ పేద విద్యార్థులు మంచి మార్కులతో చదువుకుంటే ఉన్నత చదువులకు తప్ప కుండా ట్రస్ట్ తరపున ఆర్థిక సహాయం తెలిపారు. ఈ సేవ కార్యక్రమంలో చిక్కాల కిరణ్ కుమార్ ట్రస్టులోని దివ్యాంగులు పాల్గొన్నారు.




### రాజ్యసభ సభ్యులు విజయ సాయి రెడ్డి అనుచిత వ్యాఖ్యలకు

# గిద్దలూరు పట్టణంలో జర్నలిస్టుల నిరసన

**తహశీల్దార్ సి ఐ లకు వినతిపత్రం**

**పాత్రికేయుల కు బే శరత్ గా క్షమాపన చెప్పాలి**

**పెద్దల సభలో ఉండే అర్హత నీకు లేదు విజయ సాయి**

**గిద్దలూరు పెన్ పవర్ జులై 19**






రాజ్యసభ సభ్యుడు వైసిపి నాయకులు విజయసాయిరెడ్డి జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని జర్నలిస్టులు రాష్ట్రంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ గిద్దలూరు పట్టణం లో నిరసన ర్యాలీ నిర్వహించారు ఈసందర్బంగా సీనియర్ పాత్రికేయులు మాటాడుతూ విజయసాయి రెడ్డి పాత్రికేయుల ను ప్రింట్ -ఎలక్ట్రానిక్ మీడియా యాజమాన్యాల పై అనుచిత వ్యాఖ్యలు చేయడం హేయమని నీపై ఒక వ్యక్తి చేసిన ఆరోపణ కంప్లైంట్ ను ఉన్నది ఉన్నట్లుగా ప్రచారం చేయటం 'పత్రికలలో వార్తలు ప్రచురించారే తప్ప మీడియా నీపై ఆరోపణలు చేయలేదన్నారు ఇది అర్థం చేసుకోనని సాయిరెడ్డి మీడియా పై విరుచుకు పడటం ఆయన అనైక్యత కు నిదర్శనం అన్నారు నీపై పిర్యాదు చేసిన వారితో మీరు తేల్చుకోలేక మీడియా పై పది ఏడవటం ఏమిటన్నారు మీపై వచ్చిన ఆరోపణలపై నిరూపించుకోవాలని సచ్ఛీలురు గా బయటపడాలే తప్ప మీడియా పై ఎడుపులేంటని ప్రశ్నించారు మీరు పెద్దల సభలో ఉండ అంర్హులని వెంటనే రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామచేసి పాత్రికేయుల కు మీడియా యాజమాన్యాల బే శరత్ గా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు ఆమేరకు గిద్దలూరు తహాశిల్దార్ కు గిద్దలూరు అర్బన్ సీఐ సోమయ్యకు విజయసాయిరెడ్డి పై చర్యలు తీసుకోవాలంటూ జర్నలిస్టులు విన్నతి పత్రాన్ని సమర్పించారు. జర్నలిస్టుల గౌరవానికి భంగం కల్పిస్తూ విజయసాయిరెడ్డి వ్యవహరించారని స్థానిక జర్నలిస్టులు విజయసాయి రెడ్డి పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తాం

**శాసనసభ్యులు కావ్య -శాసనసభ్యులకు కృతజ్ఞతలు తెలిపిన వైద్యశాల డైరెక్టర్ల**







**కావలి పెన్ పవర్ జూలై 19**

కావలి పట్టణంలో ఇటీవల 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయాన్ని సాధించిన విషయం తెలిసినదే, అయితే గత కొన్ని సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ జెండాను మోసి ఎవరు ఎన్ని పార్టీలు నాయకులు మారకుండా స్థిరంగా ఈరోజు తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత కీలక పదవులు లభించిన ఆయనే చవలరామకృష్ణ. సుమారు 40 సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీలో ఉంటూ ఎన్నో కష్టాలు, నష్టాలకు ఓర్చి అధికారం ఉన్న లేకపోయినా స్థిరంగా తను నమ్ముకున్న సిద్ధాంతం కోసం నిలబడ్డ వ్యక్తి ఆర్యవైశ్యులు చవలరామకృష్ణ తను 2021-2023 వరకు రెండు పర్యాయాలు తెలుగు యువత అధ్యక్షులుగా తను చేసిన సేవకు పార్టీ గుర్తించి ఇవ్వడం జరిగింది. అప్పటినుంచి ఇప్పటివరకు కూడా తను పదవిలో ఉన్న లేకపోయినా అదే పార్టీలో కొనసాగుతూ ఉన్నారు. అయితే ప్రస్తుతం కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తనను గుర్తించి కావలి ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్గా పదవి లభించినది అయితే పార్టీలలో కష్టపడ్డ వ్యక్తులకు పదవి రావడం మొట్ట మొదటిసారిగా మన కావలి నియోజకవర్గం లో చూస్తున్నట్లు అనిపిస్తుంది. ఒక పార్టీలో నుంచి ఇంకొక పార్టీలోకి మారిన వ్యక్తులను నాయకులు అధికారాన్ని పదవులు కట్టబెట్టడం చూస్తున్నాం. కానీ కావలి నియోజక వర్గంలో కష్టపడ్డ కార్యకర్తకి సముచిత స్థానం కల్పిస్తానని ఆనాడు ఎన్నిక లకు ముందు చెప్పడం ఇప్పుడు ఆచరించడం, అది కావలి శాసనసభ్యులకె సాధ్యమైంది. అనంతరం ఏరియా వైద్యశాల డైరెక్టర్ చవల రామకృష్ణ మాట్లాడుతూ, నేను తెలుగుదేశం పార్టీకి చేసిన సేవను గుర్తించి నాకు సముచిత స్థానం కల్పించి నన్ను ఏరియా వైద్యశాల డైరెక్టర్గా నియమించిన కావలి శాసనసభ్యులకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. నా మీద నమ్మకం ఉంచి ఈ పదవి నాకు ఇచ్చినందుకు విధేయతతో పార్టీకి వ్యతిరేకంగా ప్రవర్తించకుండా ఇచ్చిన ఈ పదవికి న్యాయం చేస్తానని, ఎమ్మెల్యే గౌరవాన్ని కాపాడతానని చవల రామకృష్ణ తెలిపారు. అలాగే ఆత్మకూరు నాగలక్ష్మి, జనసేన నాయకులు పబ్బ సాయి కూడా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## వైద్యరంగంలో ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ మన్నె మానసకు పురస్కారం..

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,19**



వైద్యరంగంలో ప్రముఖ మెడికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ ఒంగోలుకు చెందిన ఏషియన్ హాస్పిటల్ డాక్టర్ మన్నే మానసకు "నారి శక్తి పురస్కారం" లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా నిర్వాహకులు అందజేశారు. వైద్యరంగంలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంతరించుకొని మెడికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగంలో సేవలందిస్తున్నారు. మారుతున్న టెక్నాలజీతో పాటు వైద్య రంగంలో వచ్చిన మార్పులను కూడా దృష్టిలో పెట్టుకొని గ్యాస్ట్రో విభాగంలో సేవలందిస్తున్నారు. ఏషియన్ హాస్పిటల్లో ప్రతి రెండవ శనివారం రాయితీ పై లివర్ కు సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తున్నారని బుచ్చేశ్వరావు తెలిపారు. వైద్య రంగంలో ఎంతో మంది ఉన్నారని అటువంటి వారిలో సమాజసేవే లక్ష్యంగా సగటు సామాన్య అట్టడుగు వర్గాల వారికి కూడా తక్కువ ఖర్చుతో వైద్యం అందించేందుకు ఏషియన్ హాస్పిటల్ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. డాక్టర్. మన్నె మానస గతంలో కూడా మా లిటిల్ చాంప్ అకాడమీ ఆఫ్ ఇండియా చేస్తున కార్యక్రమాలకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారని అన్నారు. ఈ సందర్భంగా లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా సెక్రెటరీ బుచ్చేశ్వరావు,ఒంగోలు పట్టణ నగర అభివృద్ధి సంస్థ అధ్యక్షులు మారెల్ల సుబ్బారావు, జర్నలిస్ట్ నాజీర్ అహ్మద్, "నారీ శక్తి జ్ఞాపికను అందజేశారు. మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ డాక్టర్ మన్నే మానస వైద్యరంగంలో పేదవారికి కూడా సాయం చేస్తూ ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారని,అటువంటి వారిని గౌరవించుకోవడం చాలా సంతోషమని ఈ సందర్భంగా లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా సెక్రెటరీ బుచ్చేశ్వరావు సమాజ సేవ చేస్తున్న వారిని గుర్తించి వారికి గౌరవ పురస్కారాలు అందజేస్తున్నారని అన్నారు. డాక్టర్ మన్నే మానస నిరుపేదలకు రాయితీతో కూడిన వైద్యం కూడా అందిస్తున్నారని అటువంటివారు సమాజంలో చాలా తక్కువ మంది ఉంటారని అన్నారు. గ్యాస్ట్రో విభాగానికి సంబంధించిన సేవలు ఈ హాస్పిటల్ లో పూర్తిస్థాయిలో ఉన్నాయని అన్నారు. మంచి మనసున్న డాక్టర్ మానస గారికి ఇటువంటి పురస్కారం రావడం చాలా సంతోషమని అన్నారు. సమాజ సేవ లక్ష్యంగా వైద్య రంగంలో చేస్తున్న సేవలు ఎంతో మంది నిరుపేద కుటుంబాలకు అండగా నిలబడతాయని అన్నారు. ఎంతో మందికి చాలా తక్కువ వైద్యంతో లివర్ గ్యాస్ట్రో విభాగానికి సంబంధించిన వైద్యం నిర్వహిస్తూ ప్రకాశం జిల్లాలోని గుర్తింపు పొందిన హాస్పిటల్ గా ఏషియన్ హాస్పిటల్ ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మన్నే మానస మాట్లాడుతూ సమాజ సేవ చేస్తున్న వారిని గుర్తించి చిన్నారులకు పురస్కారాలు అందజేస్తూ,లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా గత కొద్ది సంవత్సరాలుగా చేస్తున్న సేవా కార్యక్రమాలకు తాను కూడా హాజరు కావడం జరిగిందని, బుచ్చే శ్వరావు చేస్తున్న సేవల కు ప్రతి ఒక్కరు ప్రోత్సాహం ఇవ్వాలని అన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి








**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 19**

సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల విద్యాశాఖ అధికారి ఎన్ దేవరాజ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ డాక్టర్ చావలి సునీల్ ఆదేశాల మేర భట్టిప్రోలు మండలంలోని రైతులందరికీ సమాచార హక్కు చట్టం 2005 పై మండల స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం అద్దేపల్లి రైతు సేవా కేంద్రంలో మండల వ్యవసాయ శాఖ అధికారి జి మీరయ్య అధ్యక్షతన జరిగిన ఈ అవగాహన సదస్సులో ఎంఈఓ తో పాటు మరో ఇద్దరి రిసోర్స్ పర్సన్స్ కిషోర్,కే సురేష్ లు పాల్గొని సమాచార హక్కు చట్టంపై ప్రజలకు వివరించారు. సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ ల గురించి, వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలో తెలియజేశారు. ప్రతి ఒక్క రైతుకూ ఈ చట్టం అనేది రాజస్థాన్ లోని రైతుల పోరాటంతో వచ్చిందని వారు వివరించారు. ఈ విధంగా రైతుల నుండి వచ్చిన చట్టం వ్యవసాయ శాఖ వారు రైతులకు అవగాహన కల్పించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ బొర్రా రంజిత, ఐసిడిఎస్ సూపర్వైజర్ జేవి రమణమ్మ,రైతు సహాయకులు,రైతులు దొక్కు శ్రీనివాసరావు,యడ్ల జయశీలరావు,కంభం సుధీర్,లింగం ప్రసాద్ పలువురు రైతులు పాల్గొన్నారు.

## యూ.టి.ఎఫ్ ప్రధాన కార్యదర్శిగా ఈదుల ఈశ్వరరెడ్డి మృతి

**పలువురు నేతల సంతాపం**

**గిద్దలూరు పెన్ పవర్ జులై 19**



విశ్రాంత ఉపాధ్యాయులు గిద్దలూరు సమితి యూ టి ఎఫ్ ప్రధాన కార్యదర్శి ఈదుల ఈశ్వర రెడ్డి గురువారం రాత్రి ఆకస్మిక మృతి చెందారు గురువారం రాత్రి కొద్దిగా అస్వస్థతకు గురికాగా గిద్దలూరు వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యలో తుది శ్వాస విడిచారు ఈశ్వర రెడ్డి స్వగ్రామం ఎన్ బయనపల్లి గురు వారం బయనపల్లి లో మోహరం వేడుకలు జరుగు తుండగా కొడుకులు కోడళ్ల మనుమలతో సరదాగా రాత్రి 10-30 గంటల మాట్లాడుతూ గడిపారు అంతలోనే అస్వస్థతకు గురయ్యారు గిద్దలూరు కు తరలిస్తుండగా తుదిశ్వాస విడిచారు ఈశ్వర రెడ్డి యూ టి ఎఫ్ నాయకులుగా ఉపాధ్యాయులకు ఎనలేని సేవలందించారు ఈశ్వరరెడ్డి మరణానికి చింతిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని పలువురు తెలిపారు విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి రవీంద్రనాద రెడ్డి పలువురు ఉపాధ్యాయులు వైకాపా నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు ఈశ్వర రెడ్డి భౌతికాయంపై పుష్పగుచ్చాలుంచి నివాలర్పించారు.

## జాతీయ అవార్డు గ్రహీత ప్రణీత్‌కు శాసనసభ్యులు అభినందనలు

**టీం సేవియర్స్ సేవలకు తగిన గుర్తింపు లభిస్తుంది : శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి**



**కావలి పెన్ పవర్ జూలై 19**

కావలి పట్టణంలో టీం సేవియర్స్ గత 8 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్న వివిధ సేవ మరియు అవగాహనా కార్యక్రమాలు తననెంతో ఆకర్షించాయని కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఇటీవల తమిళనాడు రాష్ట్రంలోని ఊటిలో జాతీయ అవార్డు స్వీకరించిన నల్లిపోగు ప్రణీత్ ను శాసనసభ్యులు తన నివాసానికి పిలిపించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, టీం సేవియర్స్ నిర్వహించే కార్యక్రమాలు హంగులు, ఆర్భాటాలకు దూరంగా, ప్రజలకు శ్రేయోదాయకంగా, యువతకు ప్రేరణదాయకంగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రణీత్ జనసేనాని పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఈ సంస్థను ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో నియోజకవర్గంలో మెగా మెడికల్ క్యాంపులు పెట్టె ఆలోచన ఉందని, వాటి విజయవంతానికి కృషి చేయాలని టీం సేవియర్స్ ను శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కావలి జనసేన నాయకులు యం. వి. సిద్దుతో పాటు టీం సేవియర్స్ సభ్యులు మౌర్య, భార్గవ్, మణిదీప్, ఆకాంక్ష, కృష్ణవేణి, మేఘన, కరిష్మా, మోడరన్ టెక్స్టైల్స్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారానికి మంత్రిని ఆహ్వానించిన ఆర్యవైశ్య అధ్యక్షులు

**కావలి పెన్ పవర్ జులై 19**



కావలి పట్టణ ఆర్యవైశ్య ప్రమాణ స్వీకారం ఆగస్టు 18వ తేదీన కావలి మండల ఆర్యవైశ్య సంఘ కమిటీ అధ్యక్షునిగా ఎన్నికైన తటవర్తి రమేష్ తన ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక శాఖ మంత్రి టీ.జీ. భరత్‌ను కలిసి వారి కార్యాలయంలో వారిని కలిసి శాలువాతో సత్కరించి ప్రమాణ స్వీకారానికి రావలసిందిగా ఆహ్వానించారు.

# మండలం నుంచి ఎన్ఎంఎంఎస్ సీట్లకు ఐదుగురు ఎంపిక






**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 19**

భట్టిప్రోలు మండల పరిధిలోని రెండు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుండి2024-25 విద్యా సంవత్సరమునకు గాను ఐదుగురు విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ సీట్లకు ఎంపికైనట్లు మండల విద్యాశాఖాధికారులుపులి లాజరు,ఎన్ దేవరాజ్ లు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ కార్యాలయంలో వారు మాట్లాడుతూ పెసర్లంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి మొర్ల తేజశ్రీ,పమిడి పాముల గౌతం ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి దామెర్ల సుబ్రహ్మణ్యేశ్వర శ్రీనివాస్,అందే సాయి సూర్య,మాచర్ల గాయత్రిలు ఎంపికైనట్లు వారు పేర్కొన్నారు. గత సంవత్సరం ఎన్.ఎం.ఎం.ఎస్ సీట్లకు గాను భట్టిప్రోలు మండలం నుండి ఒక్కరు మాత్రమే ఎంపిక కాగా ఈ విద్యా సంవత్సరంలో ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ఎంఈఓ లు తెలిపారు.

## అక్రమ, అనధికార లేఅవుట్లను ఉపేక్షించేదే లేదు

**కనిగిరి ఆర్డీవో జాన్ ఎర్విన్**



**పొదిలి, పెన్ పవర్ జూలై 19**

కనిగిరి రెవిన్యూ డివిజన్ పరిధిలో ఎటువంటి అక్రమ, అనధికార లేఅవుట్లు ఉన్నా, వాటిని ఉపేక్షించేది లేదని కనిగిరి రెవిన్యూ డివిజినల్ అధికారి జాన్ ఎర్విన్ హెచ్చరించారు శుక్రవారం నాడు ఆయన పొదిలి పట్టణంలోని 5వ సచివాలయం, మండల కేంద్రమైన కొనకలమిట్ల సచివా లయాన్ని ఆకస్మిక తనిఖీ జరిపారు ఈ సందర్భంగా ఆయా సచివాలయాల్లోని రెవెన్యూ రికార్డులను పరిశీలించడంతోపాటు అక్కడి సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆర్ డి ఓ జాన్ ఎల్విన్ మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి లేఅవుట్లు , వెంచర్లు వేసిన వారు ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్నప్పటికీ చర్యలు తీసుకోవడంలో వెనుకాడేదే లేదని హెచ్చరించారు తమ రెవిన్యూ డివిజన్ పరిధిలోని మండలాల్లో అక్రమ, అనధికార లేఔట్లను గుర్తించి వాటి వివరాల తో తనకు నివేదిక అందించాలని రెవెన్యూ అధికారులను, సిబ్బందిని ఆయన ఆదేశించారు కౌలు రైతు కార్డులు, సుమోటో కుల ధ్రువీకరణ పత్రాలు ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు తమ లక్ష్యాలను పూర్తి చేయాలని ఆర్ డి ఓ జాన్ ఎర్విన్ ఆదేశించారు ఆర్డిఓ జాన్ ఎర్విన్ వెంట పొదిలి, కొనకనమిట్ల మండలాల తహసిల్దార్లు మహమ్మద్ జియా, చెక్ షాజీ దా, పొదిలి మండల డిప్యూటీ తహసిల్దార్ అరుణ, వీఆర్ ఓ కే సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి..

**జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర..**

**ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రణాళికాబద్ధ చర్యలు తీసుకోవాలి..**




**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,19**

ఒంగోలులోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను శుక్రవారం ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ స్టేషన్ లోని పలు గదులను మరియు రికార్డ్స్ ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో వివిధ విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు. టౌన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తీసుకున్న చర్యలను సమీక్షించి ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రణాళికాబద్ధ చర్యలు తీసుకోవాలని,తగినన్ని బారికేడ్స్, ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలనీ ఆదేశించారు. టౌన్ లో రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, త్రిబుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సైలెన్సర్ల నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు మరియు వాహనధారులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్గించాలని ట్రాఫిక్ అధికారులకు సూచించారు. ఎస్పీ వెంట ట్రాఫిక్ సీఐ మాలకొండయ్య, ఎస్ బి సీఐ రాఘవేంద్ర మరియు సిబ్బంది ఉన్నారు.

# హక్కులపై అవగాహన కలిగి ఉండాలి...

**మహిళా శిశు సంక్షేమ కార్యాలయంలో అంగనవాడి టీచర్లకు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు**




**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 19**

హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాస్ తెలిపారు. నరస రావుపేట పట్టణంలోని మహిళా శిశు సంక్షేమ కార్యాలయంలో గురు వారం అంగనవాడి టీచర్లకు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చట్టా లపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం పాల్గొన్న డాక్టర్ బొడ్డపాటి దాస్ మాట్లాడుతూ హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టప రమైన చర్యలు చేపట్టి, హక్కుల సాధనకు కృషి చేయాలని సూచించారు.

**పౌరులందరికీ సమాన హక్కులు.::అదపా అశోక్ కుమార్**

హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ పల్నాడు జిల్లా అధ్యక్షులు అ అదపా అశోక్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం పౌరులందరూ సమానమే అని,రాజ్యాంగం ద్వారానే న్యాయవ్యవస్థ, శాసన వ్యవస్థ అన్ని ఏర్పడతాయని, దీని ద్వారానే రిజర్వేషన్లు ఇతర సౌకర్యాలు కల్పించారని, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కృషి మరువలేనిదని చెప్పారు. పౌరులందరికీ రాజ్యాంగం సమాన హక్కులు కల్పించిందన్నారు. ఒకరు ఇంకొకరిపై వివక్ష చూపితే చట్టారీత్యా నేరం అవుతుందన్నారు. గతంతో పోలిస్తే ప్రజల్లో చైతన్యం పెరిగిందని హక్కులపై కూడా అవగాహన పెరగడం శుభపరిణామమన్నారు. ఈ సందర్భంగా మానవ హక్కులు, వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం, ఆన్లైన్లో మోసాలు, బాల కార్మిక వ్యవస్థ రద్దు, బాల్యవివాహాల వ్యవస్థ రద్దు, పోక్సో చట్టము, ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ అథారిటీ చట్టము, సమాచార హక్కు చట్టం నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం లపై కల్పించారు. న్యాయవాది రాధిక మహిళల హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కన్వీనర్ పూనూరి కృష్ణకుమారి,హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ పల్నాడు జిల్లా అశోక్ కుమార్,చిలకలూరిపేట హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ అధ్యక్షులు కొచ్చర్ల చందు, పల్నాడు జిల్లా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉమా రాణి, ాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆంధ్రప్రదేశ్ సెక్రటరీ శ్రీ తాళ్లూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పూనూరి కృష్ణ కుమారి వ్యవహరించారు.

# 'ఐసీయూ'లో పల్నాడు జిల్లా వైద్య విధాన పరిషత్ హాస్పిటల్స్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్. బి.వి.రంగారావు




**గిద్దలూరు పెన్ పవర్ జులై19**

గత అర్ధరాత్రి నరసరావుపేట నుండి కోర్టు పనిమీద స్వగ్రామ అయిన గిద్దలూరుకు కారులో వస్తున్న పల్నాడు జిల్లా వైద్య విధాన పరిషత్ హాస్పిటల్స్ జిల్లా కో ఆర్డినేటర్ గా పనిచేస్తున్న డాక్టర్. బి.వి.రంగారావు గురువారం రాత్రి అనంతపురం- విజయవాడ రహదారిపై గిద్దలూరు సమీపంలో చెర్లోపల్లి వద్ద కారు అదుపుతప్పి పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా కొట్టింది' ఈప్రమాదంలో డా. బి వి రంగారావుకు తీవ్ర గాయాలు అయ్యాయి. అనంతరం ఆయనను గిద్దలూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా ఆయనను పరీక్షించిన వైద్యులు ఆయనకు ఎడమ చేయి భాగంలో ఫ్రాక్చర్ ' పక్కటెముకలు కూడా కొంత విరిగిన కారణంగా ఊపిరితిత్తులకు ఇబ్బందిగా మారి ఆయన కొంత శ్వాస తీసుకోవడంలో సమస్య ఎదురవడంతో ప్రధమ చికిత్స చేశారు. అనంతరం డాక్టర్. రంగారావు ను ఆయన కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలు మెడికవర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు తరలించారు. ప్రస్తుతం డా. రంగారావును మెడికవర్ ఆస్పత్రి వైద్యులు ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. కాగా డా. రంగారావు గతంలో గిద్దలూరు, కంభం,మాచర్ల,బాపట్ల ప్రభుత్వ వైద్యశాల లకు సూపరింటెండెంట్ గా పనిచేశారు.

# శ్రీశైలంలో శివ సాయి నాట్యాలయ కూచిపూడి నాట్య ప్రదర్శన..

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,19**

ఒంగోలుకు చెందిన శివ సాయి నాట్యాలయంనకు చెందిన కూచిపూడి చిన్నారుల ప్రదర్శన శ్రీశైలంలోని ధర్మ పదం కార్యక్రమంలో భాగంగా చిన్నారులు శివోత్సవం ప్రదర్శనను అత్యంత వైభవంగా ప్రదర్శించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా ద్వారా జరిగిన ఈ ప్రదర్శన ఎంతో మందిని ఆకట్టుకుంది. నాట్య గురువు డాక్టర్ పావని చైతన్య ఆధ్వర్యంలో చిన్నారుల ప్రదర్శించిన శివ నుత్య. రూపాల ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. శివోహం అంటూ చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి ప్రదర్శన శ్రీశైలం స్వామి ఆశీస్సులతో రంగ రంగ వైభవంగా జరిగింది. శివ సాయి నాట్యాలయమునకు చెందిన చిన్నారులు హాసిని మరియు పర్ణికశ్రీ అలాగే ఆశ్రిత నాగశ్రీ మరియు మోక్ష అలాగే ఆద్య వీరితోపాటు జస్విత మరియు రాజశ్రీ ,నేహా శ్రీ,మరియు మాదూరి.. శ్రేయ మరియు శ్రీనిధి చిన్నారులతో పాటు పూజిత మరియు లక్ష్మీ యోగ జాహ్నవి అలాగే నందిని మరియు సాయి పల్లవి అలాగే వేదశ్రీ మరియు జ్యోష్టికా శివ శ్రీ చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుని అత్యంత శోభాయమానంగా జరిగింది. ఈ అవకాశం మాకు కల్పించడానికి కృషి చేసిన దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీశైలం ధర్మ పదం వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని నాట్య గురువు డాక్టర్ పావని చైతన్య అన్నారు. అలాగే మాకు ఈ అవకాశం కల్పించడంలో ప్రోత్సహించిన లిటిల్ ఛాన్స్ అకాడమీ సెక్రెటరీ బుచ్చెస్వరావు కు



కృతజ్ఞతలు తెలిపారు. మొదటిసారిగా శ్రీశైల దేవస్థాన ప్రాంగణంలో గజ పూజ చేసి మొదటిసారిగా వేదికపై ప్రదర్శించిన చిన్నారులను మీరెంతగానో ఆశీర్వదించాలని భవిష్యత్తులో మరిన్ని ప్రదర్శనలు చేసేందుకు మాకు అవకాశం మనోదేశం కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు సర్టిఫికెట్లు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సమాచార సంబంధ సహాయ అధికారి శివారెడ్డి మరియు దేవాలయ కార్యనిర్వాహక సిబ్బంది మరియు రామచందర్ అలాగే ఎస్ శేఖర్ ,లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రెటరీ నాజీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా వైద్యశాల డైరెక్టర్ రామకృష్ణను సన్మానించిన ముస్లిం మైనార్టీ నాయకులు రహీం



**కావలి పెన్ పవర్ జూలై 19**

కావలి ఏరియా వైద్యశాలకు డైరెక్టర్గా ని చెవల రామకృష్ణ ఎనిమిదో వార్డు చెందిన వ్యక్తి కావున ఎనిమిదో వార్డు ముస్లిం మైనార్టీ నాయకులు రహీం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గృహంలో ఎమ్మెల్యే సమక్షంలో ఘనంగా సత్కరించారు. అనంతరం ఏరియా వైద్యశాల డైరెక్టర్ చవుల రామకృష్ణ మాట్లాడుతూ, నా మీద నమ్మకం ఉంచి నాకు ఈ పదవికి సహకరించిన కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డికి అలాగే ఎనిమిదో వార్డు ముస్లిం నాయకులైన రహీం మరియు మిగతా సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొని కృతజ్ఞతలు తెలిపారు.

## పొదిలి అమృత కంటి ఆసుపత్రిలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు



**పొదిలి, పెన్ పవర్ జూలై 19**

పొదిలి పట్టణంలోని అమృత కంటి వైద్యశాలలో శుక్రవారం నాడు విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు స్థానిక సన్ షైన్ ప్రైవేటు విద్యా సంస్థకు చెందిన 500 మంది విద్యార్థిని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని అమృత కంటి ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది అలాగే శనివారం నాడు కూడా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అమృత కంటి వైద్యశాల మేనేజింగ్ డైరెక్టర్ వరి కోటి భరత్ చెప్పారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీంద్రనాథ్, సన్ షైన్ విద్యాసంస్థకు చెందిన ఉపాధ్యాయులు సిబ్బంది, అమృత వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## భీమవరం టీ టైమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ జులై 19**

గిద్దలూరు పట్టణంలోని క్లబ్ రోడ్డు, ఆంధ్రాబ్యాంక్ సమీపంలో పట్టణానికి చెందిన గుర్రపుశాల రాజు నూతనంగా ఏర్పాటు చేసిన భీమవరం టీ టైమ్ ప్రారంభోత్సవంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వ్యాపారం దినదినాభివృద్ధి చెందుతూ ముందుకు సాగాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియచేశారు.

## పాస్టర్ నూతన గృహాన్ని ప్రారంభించిన జి.డి.డి దివాకర్

**కావలి పెన్ పవర్ జులై 19**

కావలి పట్టణంలోని షారోన్ బాప్టిస్ట్ చర్చ్ సంఘ కాపరి పాడేటి దైవాధీనం నూతనంగా గృహాన్ని నిర్మించుకున్నారు. ఈ గృహాన్ని శుక్రవారం ఏడు రాష్ట్రాల క్రిస్టియన్ ప్రాపర్టీ సంస్థ అధినేత డాక్టర్ జి. డి. డి.దివాకర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నూతన గృహాన్ని ప్రారంభించడం నాకు ఎంతో సంతోషంగా ఉందని నూతనంగా నిర్మించిన గృహం చాలా ఆహ్లాదకరంగా బాగుందని ఇలాగే సంఘ కాపరిగా క్రైస్తవుల అభివృద్ధి తోడ్పడాలని తెలిపారు. అలాగే రాష్ట్రం బాగుండాలని, రాష్ట్రంలో మంచి పరిపాలన కావాలని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడును కలవడం జరిగిందని వారు తెలిపారు. కలిసిన సందర్భంగా చంద్రబాబు నాయుడు మీకు ఏ పదవి కావాలని నన్ను అడగ్గా అందుకు నేను పదవి కోసం రాలేదని రాష్ట్రం బాగుండాలని రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని ముఖ్యమంత్రిగా చేసుకుంటే రాష్ట్రానికి సుపరిపాలన అందిస్తారని ప్రజలు, రైతులు సుఖశాంతులతో ఉంటారు అని ఆలోచించి నిర్ణయం తీసుకొని వచ్చానని, అంతేకానీ ఏ పదవులు వద్దని చెప్పడం జరిగిందని జరిగిన సంభాషణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఐజాక్ ఈ జైపాల్, ప్రభాకర్, ప్రసాద్, ఎడ్విన్ ప్రసాద్ కే. మల్లికార్జున ఎం. కిషోర్ ,పాడేటి థామస్ తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల21న జరిగే ఎస్ టి యు కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేయండి



కందుకూరు పెన్ పవర్, జూలై 19

నెల్లూరు జిల్లా ఎస్ టి యు కార్యవర్గ సమావేశం సిపిఐ కార్యాలయం నెల్లూరు నందు 21వ తేదీ అనగా ఆదివారం ఉదయం 10 గంటలకు జరుగుతుంది అని జిల్లా అధ్యక్షులు వై అశోక్ బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు సాయి శ్రీనివాస్, మల్లు రఘునాథ రెడ్డి , జిల్లా ఇంచార్జ్ కే ధనంజయ నాయుడు , రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు సిహెచ్ ఆదినారాయణ, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య తదితరులు హాజరవుతారని తెలిపారు. కావున నెల్లూరు జిల్లాలో గల ఎస్ టి యు రాష్ట్ర, జిల్లా ,మండల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## ఉపాధ్యాయులు టెక్నాలజీ పై అవగాహన ఉండాలి




కందుకూరు పెన్ పవర్, జూలై 19

ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు నైపుణ్యాల పెంపొందించుకుంటూనే టెక్నాలజీ పై అవగాహన పెంచుకోవాలని టీచ్ టూల్ నెల్లూరు జిల్లా కోఆర్డినేటర్ షకీల్ అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్‌లో జరుగుతున్న టీచ్ టూల్ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కోఆర్డినేటర్ షకీల్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నిష్ణాతులైన హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, సీఆర్ఎంటీలను 554 మందిని ఎంపిక చేసి ఈ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. సపోర్టింగ్ ఆంధ్ర స్కూల్ ట్రాన్స్ఫర్మేషన్ (ఎస్ఎల్టీ) ప్రాజెక్ట్ నిర్వహణలో భాగంగా రాష్ట్ర విద్య పరిశోధన మండలి, సమగ్రశిక్ష సంయుక్తంగా 9 రోజులపాటు శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు ఎప్ప టికప్పుడు నైపుణ్యాలను పెంపొందించుకుంటూ మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ట్రైనింగ్ సెంటర్ వసతులు, నిర్వహణ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు డిప్యూటీ డిఇఓ ఎంవివి ప్రసాదరావు, హెచ్ఎం శ్రీనివాసులు, మాస్టర్ ట్రైనీలు, అబ్జర్వర్లు పాల్గొన్నారు.

## జగన్ తర్వాతే ఇతరులకు అనుమతి...

పల్నాడు జిల్లా పెన్ పవర్ ప్రతినిధి జూలై 19




వైసీపీ అధినేత జగన్ వినుకొండ పర్యటన నేపథ్యంలో పల్నాడు ఎస్పీ శ్రీనివాసరావు కీలక ప్రకటన చేశారు. మాజీ సీఎం పర్యటించే ప్రాంతం ఇరుకుగా ఉంటుందని చెప్పారు. రషీద్ కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించిన తర్వాతే మిగిలిన నాయకులు రావాలని విజ్ఞప్తి చేశారు. పట్టణంలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఎవరూ ఎటువంటి అల్లర్లకు పాల్పడవద్దని వెల్లడించారు.

## కే.జీ.బీ.వీ పాఠశాల ను ఆకస్మిక తనిఖీ చేసిన జి.సి.డి.ఓ, సి.హెచ్ మాధవిలత







పెన్ పవర్ పామూరు జూలై 19

పట్టణంలోని కస్తూర్బా బాలికల పాఠశాలను శుక్రవారం బాలికా శిశు అభివృద్ధి అధికారిణి సిహెచ్ మాధవి లత ఆకస్మిక తనిఖీ చేయడం జరిగినది. అనంతరం మాధవీలత పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాధవీలత విద్యార్థులత మాట్లాడుతూ రానున్న పదో తరగతి , ఇంటర్మీడియట్ పరీక్షలలో మంచి మార్పులు సాధించాలంటే విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాలల్లోని వసతులని అడిగి తెలుసుకున్నారు ఇబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం విద్యార్థులను చక్కని నైపుణ్యత బోధన అందించాలని వారికి తెలియజేశారు . పదో తరగతి విద్యార్థులను యొక్క గణితం నైపుణ్యత పరిశీలించి తగిన సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కటకం సజన , వాణి , స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# డెంగ్యూ కలకలంతో అప్రమత్తమైన వైద్య ఆరోగ్య శాఖ

### బాలిరెడ్డి నగర్‌లో వైద్య శిబిరం ఏర్పాటు -నివాస ప్రాంతంలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టిన వైద్య సిబ్బంది







సింగరాయకొండ పెన్ పవర్, జూలై 19

వాతావరణం వస్తున్న మార్పుల కారణంగా దోమల బెడద కారణంగా డెంగ్యూ ,అతిసార వంటి వైరల్ వ్యాధులు ప్రబలుతాయని వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాలిరెడ్డి నగర్ ప్రజలకు డా. వంశీధర్ పిలుపు ఇచ్చారు. శుక్రవారం డ్రై డే తో పాటు డెంగ్యూ వైరస్ అంటు వ్యాధుల నివారణకు చేపట్టాల్సిన ముందస్తు జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సింగరాయకొండ వైద్య ఆరోగ్య సిబ్బంది డ్రై డే కార్యక్రమం లో పాల్గొన్నారు. బయటి ప్రాంతం నుండి వచ్చిన వలస మహిళ డెంగ్యూ పాజిటివ్ వచ్చిందని సమాచారం రావడం తో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తం అయి అప్రమత్తం అయ్యారు. వైద్య అధికారులు డా వంశిధర్ తన వెంట ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది తో బాలురెడ్డి నగర్ చేరుకుని ఆ నివాస ప్రాంతం లో బ్లీచింగ్ చేయించారు. మురుగు కాలువలు, గుంటలు, బోర్ వద్ద ఉన్న నీటి మాడుగుల లో ఆయిల్ బాల్స్, దోమల నివారణ మందు చల్లించారు. అనంతరం పాఠశాల ప్రాంగణం లో బాలి రెడ్డి నగర్ ప్రజల కు ఆరోగ్య పరీక్షలు చేశారు. అంటు వ్యాధుల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎవరికైనా రోగ లక్షణాలు కన్పిస్తే వెంటనే వైద్య ఆరోగ్య శాఖ కార్యకర్తలు, వైద్యులను సంప్రదించాలని ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్య సేవలు పొందాలని డా. వంశిధర్ సూచించారు.ఈ సందర్భంగా సింగరాయకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగుదేశం గూటికి కర్లపాలెం సర్పంచ్

### ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరిన 36 కుటుంబాలు

### గ్రామాభివృద్ధికి పూర్తిగా సహకరిస్తానన్న ఇంటూరి








కందుకూరు పెన్ పవర్, జూలై 19:

కందుకూరు నియోజకవర్గంలో మొదటినుంచి వైసీపీకి పూర్తిగా కంచుకోట అయిన, గుడ్లూరు మండలం సాలిపేట పంచాయతీ కర్లపాలెం గ్రామం నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసలు మొదలయ్యాయి.వైసిపి మద్దతుతో సర్పంచ్ గా ఎన్నికైన చాపల రమణయ్య సహా 36 కుటుంబాల వారు, శుక్రవారం కందుకూరులోని టిడిపి కార్యాలయంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పసుపు కండువాలు కప్పుకున్నారు. సర్పంచ్ చాపల రమణయ్యతో పాటు గ్రామపెద్ద చాపల మీరయ్య, లంకె సుబ్బారావు, చాపల శ్రీనివాసులు, పిన్ని వెంకటశేషయ్య, ఐలా వరప్రసాద్, వల్లభుని వెంకటశేషయ్య, పిన్ని శ్రీనివాసులు, చాపల వెంకటేశ్వర్లు, చాపల నరసింహం, ఇంకా పలు కుటుంబాలవారు టిడిపిలో చేరారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారి విధానాలు నచ్చి టిడిపిలో చేరుతున్నామని, ఆయన ఆధ్వర్యంలో కందుకూరు నియోజకవర్గం పూర్తిగా అభివృద్ధి చెందుతుందన్న నమ్మకం ఏర్పడిందని సర్పంచ్ రమణయ్య తెలిపారు. గ్రామస్తుల్లో మార్పు రావడం సంతోషంగా ఉందని, కర్లపాలెం గ్రామ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హామీ ఇచ్చారు.

## మత్స్యకారులకు- సంక్రాంతికానుక

### జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రారంభం

### ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి వెల్లడి.





కావలి పెన్ పవర్ జూలై 19

మత్స్యకారుల సమస్యలన్నిటిని సకాలంలో పరిష్కరిస్తానని కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం కావలి ఎమ్మెల్యే కార్యాలయానికి భారీగా మత్స్యకారులు విచ్చేసి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, సంక్రాంతి లోపు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రారంభం అవుతుందన్నారు. హార్బర్ ప్రారంభంతో పాటు మత్స్యకారులకు బోట్లు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దూరప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం లేకుండా ఇక్కడే ఇకపై ఉపాధి లభిస్తుందన్నారు. తమిళనాడు జాలర్లు మన ప్రాంతానికి వచ్చి, మన సంపదను దోచుకుపోతున్నా అధికారులు స్పందించడం లేదన్నారు. అధికారులను కలిసి సమస్యలు తెలుపుదామని, మన మత్స్య సంపద దోచుకెళ్లకుండా చూడాలని కోరుదామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫిషరీస్ ఏడి శ్రీనివాసులు, కావలి రూరల్ సిఐ శ్రీనివాసరావు, కావలి రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, మత్స్యకార కాపులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

### 25 వరకు డిగ్రీలో

## అడ్మిషన్‌లకు గడువు

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల

పెద్ద దోర్నాల పెన్ పవర్ జూలై 19

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024–25 విద్యాసంవ త్సరానికి ఈ నెల 25వ తేదీవరకు అడ్మిషన్లు జరుగుతాయని ప్రిన్సిపాల్ డా. యస్. సావిత్రి గారు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బి.ఏ పొలిటికల్ సైన్స్ , బి.కాం కంప్యూటర్ అప్లికేషన్స్ బియస్సీ కంప్యూటర్ సైన్స్ , బియస్సి బోటనీ, హార్టికల్చర్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ఇంటర్ పాసైన విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం. చేసుకోవాలని కోరారు. గత సంవత్సరం జరిగిన ఏ ఎన్ యు మరియు ఏ కే యు యూని వర్శిటీ ఫలితాలలో కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు అని తెలిపారు. తదుపరి మాట్లాడుతూ బోధనా పరంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అధ్యాపక అవార్డు సాధించిన అధ్యాపకులు భోధిస్తున్నారు అని తెలిపారు. చివరగా ఈ సదవకాశాన్ని గ్రామీణ ప్రాంత విద్యార్థినీ,విద్యార్థులు వినియోగించుకొని తమ ఉజ్వల భవిష్యత్ కు బాటలు వేసుకోవాలసినదిగా. కోరారు.

# యానాదుల సమస్యల పరిష్కారంపై ఇంటూరి ప్రత్యేక చొరవ



లింగసముద్రం పెన్ పవర్, జూలై 19:

కందుకూరు ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే ఎస్టి(యానాదులు) సమస్యల పరిష్కారంపై ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ చూపిస్తున్నారు. లింగసముద్రంమండలంలోని పెదపవని(ఎస్టీ కాలనీ)లో శుక్రవారం ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేయించి ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రారంభించారు. ఎన్నికలకు ముందు ఇంటింటి ప్రచార సందర్భంలో తమలో చాలామందికి ఆధార్ కార్డులు లేవని, దానివల్ల ప్రభుత్వ పథకాలు అందడంలేదని పలువురు ఎస్టీలు నాగేశ్వరరావు దృష్టికి తీసుకువచ్చారు. నాగేశ్వరరావు వారి ఇబ్బందులపై సబ్ కలెక్టర్ తో చర్చించి, పెదపవనిలో ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయించి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్టీలతో పాటు, లింగసముద్రం మండలంలోని పలు గ్రామాల వారు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు. జనన ధ్రువీకరణ పత్రం లేని వారి నుంచి అర్జీలు స్వీకరించి, వారికి త్వరలో ఆధార్ సౌకర్యం కల్పిస్తామని అధికారులు తెలియజేశారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించటమే లక్ష్యంగా, చిన్న చిన్న సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. పేదప్రజల కోసం మహాకూటమి ప్రభుత్వం నిరంతరం ఆలోచిస్తుందని చెప్పారు. ఇలాంటి సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో అనేకమందికి ఆధార్ కార్డులు, ఇతర సర్టిఫికెట్లను ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీచరణ్, ఎంపీడీవో కట్టా శ్రీనివాసరావు, మండల టిడిపి అధ్యక్షులు వేముల గోపాలరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు గొర్రెపాటి సాంబయ్య, నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, పలువురు నాయకులు హాజరయ్యారు.

# ఘనంగా కృషి విజ్ఞాన కేంద్రాల స్వర్ణోత్సవ వేడుకలు - విరివిగా పాల్గొన్న రైతులు







కందుకూరు పెన్ పవర్, జూలై 19:

కందుకూరు కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ జి. ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రాల 50 సంవత్సరాల స్వర్ణోత్సవ వేడుకలు రైతులు, రైతు మహిళలు, యువత మధ్యలో ఘనంగా నిర్వహించారు. దేశంలో మొట్టమొదటి కృషి విజ్ఞాన కేంద్రం 1974 సంవత్సరంలో పుదుచెర్రి లో ప్రారంబించబడి నేటికీ 50 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా కేవీకే లో వేడుకలు జరిపారు. 1974 లో ఒక కేవీకే తో ప్రారంబించబడి ప్రస్తుతం దేశంలో 740 కెవికెలు దాదాపు 10 కోట్లమంది రైతులకు సలహాలు, సూచనలు ఇస్తూ, ప్రదర్శనా క్షేత్రాలు, శిక్షణా కార్యక్రమాలు, విధాన ప్రదర్శనలు, రోగనిర్ధారణ సందర్శనల ద్వారా, వ్యవసాయంలో ఉపాది అవకాశాల కల్పన ద్వారా ఉత్పత్తి, ఉత్పాధకత ను పెంచి తద్వారా నికర ఆధాయన్ని పెంచడం జరిగిందని తెలియజేశారు. అలాగే కేవీకే కందుకూరు కూడా గత పది సంవత్సరాలలో అనేక మంది రైతులు, రైతుమహిళలకు నూతన వంగడాలు, నర్సరీ మొక్కలు, యంత్ర పరికరాలు ఇవ్వడం ద్వారా వారి ఆధాయాన్ని పెంచడం జరిగిందని తెలియజేశారు. కేవీకే ద్వారా లబ్ది పొందిన రైతుల అనుభవాలను ఇతర రైతులతో పంచుకోవడం జరిగింది. లాగే షెడ్యూల్డు కులాల ఉప ప్రణాళిక పదకం క్రింద అరత కల్గిన రైతులకు బెట్టపరిస్థితులలో పంటను రక్షక తడి ఇవ్వడానికి పీవీసీ పైపులను ఇవ్వడం జరిగింది. రైతులు వీటిని సద్వినియోగం చేసుకొని తద్వారా ఆధాయాన్ని పెంచుకోవాలని సూచించారు. అలాగే ప్రస్తుతం మిరప నారు పెంపకంలో రైతులు చేపట్టవలసిన మెళకువలు తెలియజేశారు. మిరప నారును ప్లాస్టిక్ ట్రే లలో కోకోపీట్, ట్రైకోడెర్మ కలిపి విత్తనాన్ని పెంచుకుంటే నాణ్యమైన నారు తయారవుతుందని తెలిపారు. అలాగే ఎండు తెగులు సోకకుండా 2 కిలోల ట్రైకోడెర్మ, 100 కిలోల పేడఎరువు, 100 కిలోల వేపచక్క కలిపి 15 రోజులు మగ్గబెట్టి తేమ విన్నపుడు పొలంలో వేసుకోవాలని తెలిపారు. అలాగే నేల సారవంతత పెంచుకొనుట కొరకు జనుము లేదా జీలుగు విత్తనాలను విత్తుకొని పూట దశలో భూమిలో కలియ దున్నుకోవాలని తెలిపారు. రైతులు కేవీకే ద్వారా సలహాలు, సూచనలు పొంది మంచి దిగుబడులు, అధిక నికర ఆధాయం సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమలో శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకటేష్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ శ్రీరంగ, మాయాంక్, వివేక్,డాక్టర్ నీహారిక పాల్గొన్నారు.

# విజయసాయిరెడ్డి నోరు అదుపులో పెట్టుకో

- మీడియా యాజమాన్యాలు, ప్రతినిధులపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు..
- మీడియా రంగానికి బహిరంగ క్షమాపణలు చెప్పాలి..
- విజయసాయిరెడ్డిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలి..
- ప్రకాశం భవనం వద్ద ఏపిడబ్ల్యుజేఎఫ్, ఏపీజేఎఫ్, ఏపిఈజేయులు ధర్నా..
- నిరసన ర్యాలీ, ప్రజా సంఘాలు సంఘీభావం, జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం..







**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,19**

మీడియా యాజమాన్యాలపై విలేకర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలు జర్నలిస్టు యూనియన్ సంఘాలు డిమాండ్ చేశాయి.శుక్రవారం ఏపిడబ్ల్యుజేఎఫ్, ఏపీజేఎఫ్, ఏపీఈజేయు ఆధ్వర్యంలో ప్రకాశం భవనం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నాకు ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు సంఘీభావం తెలియజేశాయి. ధర్నా అనంతరం నిరసన ర్యాలీ చేపట్టి జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏపిడబ్ల్యుజేఎఫ్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు గొట్టిపాటి నాగేశ్వరరావు,వారధి ఎండి అజయ్ లు మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా వ్రాసి, చూపించే మీడియా రంగాన్ని కించపరిచేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన రాజ్యసభ సభ్యులు, వైసిపి నేత విజయ సాయిరెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. రెండో సారి ఏ రాజకీయ నాయకుడు మీడియా రంగంపై అనుచిత వ్యాఖ్యలు చేయకుండా ఉండేలా విజయసాయిరెడ్డిపై ప్రభుత్వం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.పత్రికా స్వేచ్ఛను హరించివేసేలా ఎవ్వరూ మాట్లాడినా ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.మీడియాతో మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హితవు పలికారు.ఏపిజేఎఫ్ జిల్లా అధ్యక్షులు దిలీఫ్ మాట్లాడుతూ మీడియా యాజమాన్యాలు, ప్రతినిధులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన విజయ సాయిరెడ్డిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఏపి ఈజేయు రాష్ట్ర నాయకులు మేకపాటి మాల్యాద్రి మాట్లాడుతూ మీడియా రంగంపై ఎవ్వరు అనుచిత వ్యాఖ్యలు చేసినా వారికి బుద్ధి వచ్చేలా కఠిన చట్టాలను అమలు చేయాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో టివి5 స్టాఫ్ రిపోర్టర్ జనార్ధన్, పి9 ఎండి కిరణ్, ఆర్టీవీ స్టాఫ్ రిపోర్టర్ శ్రీను, ఐన్యూస్ సుధాకర్, సూర్య స్టాఫ్ రిపోర్టర్ ఎం. శ్రీధర్, ఎంసీఏ అధ్యక్షులు నాగేశ్వరరావు, ఫోటోగ్రాఫర్ అజయ్,కోటయ్య, సురేష్, రమణ, కోటేశ్వరరావు, సునీల్, బాబి, ప్రజాశక్తి నరసింహారావు, వసంత్ కుమార్, ఏపి ఈజేయు నాయకులు పల్లపు శేషకుమార్, శ్రీసత్య శరత్, ఏడుకొండలు,షణ్ముఖ వెలుగు ఫోటోగ్రాఫర్ ఉబ్బా అశోక్, బొడ్డు శ్రీనివాసులు,షేక్ నాసిర్,కాలేషావలి, షేక్ హనుమాన్ భాషా,పి.కొండలు, కళాంజలి సుబ్బారావు, బి. శ్రీనివాసులు,పి. ప్రతాప్,రాఘవ,కె.శివ, సుబ్బారావు, అశోక్, శ్రీనివాసచారి, వెస్పా,ఎస్కె భాష, అంగలకుర్తి ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## భట్టిప్రోలు గ్రామపంచాయతీలో షాడోలదే హవా!





**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 19**

భట్టిప్రోలు గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం (అజెండా మీటింగ్)లో ప్రజల నుండి ఎన్నిక కాబడిన వారి కంటే మిన్నగా,షాడోల రాజ్యం సాగుతున్నదని వార్డు సభ్యులు వంగర వీరయ్య,సయ్యద్ ఇస్మాయిల్ లు ఆరోపిస్తున్నారు. శుక్రవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళాసర్పంచ్,మరియు ఆరుగురు వార్డు మహిళ సభ్యులు ప్రజా ప్రతినిధులుగా ఎన్నికయ్యారు,కానీ పంచాయితీ సమావేశంలో మహిళా వార్డు సభ్యులను అజెండాలోని సమస్యల పై చర్చించనీయకుండా, వారిని మాట్లాడనివ్వకుండా ప్రతి అంశంలో (మహిళా సభ్యుల భర్తలు)షాడోలే మాట్లాడే పాత్ర అధికమైందని వారు తెలిపారు.గత సమావేశాలలో కూడా షాడోలు గందరగోళం సృష్టించిన విషయాలు అనేకం ఉన్నాయన్నారు.ఈ విషయమై పంచాయతీ శాఖ ఉన్నత అధికారులకు గతంలో అనేక మార్లు విన్నవించుకున్నా చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. అజెండాలోని ప్రతి సమస్య పై చర్చ జరగనీయకుండా మహిళా సభ్యుల భర్తలు గందరగోళం సృష్టించడం ఆనవాయితీగా మారిందని వారు పేర్కొన్నారు.ఈ విషయమై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి, అజెండా లోని అంశాలు సక్రమంగా చర్చించే విధంగా, గ్రామ పురోభివృద్ధికి పాటుపడే విధంగా సభ్యులకు సహకారం అందించాలని వారు ఉన్నతాధికారులను కోరారు.

## ఈనెల 21 నుండి పల్లెకోనలో టైక్వాండో పోటీలు



**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 19**

భట్టిప్రోలు మండలంలోని పల్లి కోన గ్రామంలో ఆత్మకూరు టైక్వాండో అసోసియేషన్ గుంటూరు వారి ఆధ్వర్యంలో సీనియర్ మరియు జూనియర్ బాల బాలికలకు జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్ ఆళ్ళమూడి డేవిడ్ శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లికోనలోని పరుచూరి రఘుబాబు, సుబ్బరామిరెడ్డి లలిత కళా పరిషత్ ప్రాంగణంలో ఆదివారం నుండి ప్రారంభమవుతాయని తెలిపారు. ఆటల పోటీలను ఉదయం ఏడు గంటలకు ప్రముఖ పారిశ్రామికవేత్త వేములపల్లి రవికిరణ్ మరియు క్రీడాభిమానులు ప్రారంభిస్తారని డేవిడ్ తెలిపారు.జిల్లాలోని క్రీడా అభిమానులు ఈ పోటీలను వీక్షించి సహకరించాలని ఆయన కోరారు.



## అనుమతి లేకుండా స్కాన్ సెంటర్లను నిర్వహిస్తే చర్యలు తప్పవు..

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పష్టం..





**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,19**


అనుమతి లేకుండా స్కాన్ సెంటర్లను నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సురేష్ కుమార్ హెచ్చరించారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాదికారి డాక్టర్ సురేష్ కుమార్ ఆదేశాలతో ఒంగోలు పట్టణములోని వివిధ స్కాన్ సెంటర్స్ ను మాస్ మీడియా అధికారి డి. శ్రీనివాసులు సందర్శించారు.ఈ స్కాన్ సెంటర్స్ యాజమాన్యం తప్పకుండా పి.సి.పి.యన్ .డి.టి చట్టం నిబంధనలకు లోబడి నిర్వహించాలన్నారు.అలా నిర్వహించని స్కాన్ సెంటర్స్ పై చట్టరీత్య తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతి స్కాన్ సెంటర్ లో విధిగా స్కాన్ సెంటర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ను రిసెప్షన్ మరియు స్కాన్ రూమ్ లో ప్రజలకు కనిపించు విధముగా ఉంచాలని తెలిపారు.స్కాన్ రూమ్ లో ఎటువంటి దేవుడు బొమ్మలు కాని చిత్రములు కానీ ఉంచరాదనీ అన్నారు.స్కాన్ రూమ్ బయట లింగ నిర్ధారణ పరీక్షలు చేయుట చట్టరీత్య నేరము అనే బోర్డు ను తెలుగు మరియు ఇంగ్లీష్ ను ఏర్పాటు చేయాలన్నారు.అదే విధముగా పి.సి.పి.యన్ .డి.టి చట్టంకు సంబంధించిన ఐ.ఇ.సి. మెటీరియల్ ను తెలుగు మరియు ఇంగ్లీష్ బాషలలో ప్రజలకు చదువుకొనేందుకు అందుబాటులో అమర్చలని, నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ సమయములో సమర్పించిన వైద్యులు, సిబ్బంది వివరములు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఇందులో ఏమైనా మార్పులు ఉన్నట్లయితే పి.సి.పి.యన్ .డి.టి చట్టం ప్రకారం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖఅధికారి మరియు చెర్మన్ పి.సి.పి.యన్ .డి.టి చట్టం జిల్లా రిజిస్ట్రేషన్ అనుమతి పొంది ఉండాలన్నారు. స్కాన్ తీయించుకున్న వ్యక్తుల వివరములను ప్రతి రోజు ఫామ్ యఫ్ నందు పూరించి పి.సి.పి.యన్ .డి.టి. వెబ్ పోటర్ నందు అప్ లోడ్ చేయవలన్నారు.హార్డ్ కాపీలను అధికారులు తనిఖీలకు వచ్చిన అప్పుడు వారికీ అందుబాటులో ఉంచాలని,స్కాన్ సెంటర్స్ యొక్క ఐదు సంవత్సరముల రిజిస్ట్రేషన్ కాలము ముగియడానికి ఒక నెల ముందుగా రెన్యూవల్ కొరకు జిల్లా పి.సి.పి.యన్ .డి.టి చట్టం జిల్లా రిజిస్ట్రేషన్ వారికి పి.సి.పి.యన్ .డి.టి వెబ్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని సూచించారు.అట్ల అనుమతి పొందకుండా స్కాన్ సెంటర్ నడుపుతున్న వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యకములో ఉప మాస్ మీడియా అధికారి సరోజినీ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## తక్కువ ధరకే బియ్యం, కంది పప్పు కౌంటర్ ను సద్వినియో గం చేసుకోవాలి

### చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య







**వేటపాలెం, జూలై 18,పెన్ పవర్**

పేద మధ్యతరగతి ప్రజల సౌకర్యార్థం, తక్కువ ధరకే బియ్యం, కందిపప్పు అందజే సేందుకు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కౌంటర్ ను, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య (ఎం.ఎం.కొం డయ్య)పిలుపునిచ్చారు.వేటపాలెం గడియారం స్తంభం నందు, ప్రజలకు అందుబాటుధరల లో, నిత్యావసర వస్తువులు అందజేసేందుకు ఏర్పాటుచేసి న కేంద్రాన్ని,ఎమ్మెల్యే కొండయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లా డుతూ,తక్కువ ధరకే బియ్యం, కందిపప్పు విక్రయాలు చేపట్టి నట్లు తెలిపారు. బియ్యం కిలో రూ. 49, ముడి బియ్యం కిలో రూ. 48, దేశి వాలి కందిపప్పు కిలో రూ. 160, చొప్పున విక్రయిస్తున్నట్లు తెలిపారు. ముఖ్య మంత్రి చంద్రబాబు ఆదేశాల మే రకు, రైస్ దాల్ మిల్లర్ అసోసి యేషన్ను, లాభాల్లో కొంత తగ్గిం చుకుని, తక్కువధరకుబియ్యం, కందిపప్పు ఇవ్వటం అభినంద నీయమన్నారు. ఎవరైనా సరే ఆధార్ కార్డు చూయించి బి య్యం, కందిపప్పు కొనుగోలు చేయవచ్చన్నారు. ఎక్కడైనా అక్రమ నిలువలు, కృత్రిమ కొరత సృష్టిస్తే ఉక్కు పాదం మోపుతానని హెచ్చరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సేవలు పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలి..

### జిల్లా కలెక్టర్ ఏ.తమిమ్ అన్సారియా అధికారులకు ఆదేశం..

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,19**

జిల్లాలో వివిధ కార్యక్రమాల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ సేవలు పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఉదయం కలెక్టరెట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా రిజిస్ట్రేషన్, కమర్షియల్ టాక్స్, ట్రెజరీ, ఆడిట్, ఎండోమెంట్స్ శాఖల అధికారులతో సమావేశమై ఆయా శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ కార్యక్రమాల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ సేవలు పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయా శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలపై సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు వివరించారు.ఈ సమావేశంలో రిజిస్ట్రేషన్ శాఖ డిఐజి పుష్పాలత, జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్ర, కమర్షియల్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ కె. కరీంభాషా, జిల్లా ట్రెజరీ అధికారి జగన్నాధ రావు,స్టేట్ ఆడిట్ ఆర్.డి.డి. నాగ శ్రీనివాస రావు,జిల్లా ఆడిట్ అధికారి శంకర్ నారాయణ రెడ్డి, దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే కొండయ్య



**చీరాల, జూలై 18,పెన్ పవర్**

చీరాల మండలం రామకృష్ణా పురంలోని, శ్రీ బొడ్డు రాయి రాజ రాజేశ్వరి అమ్మవారి తిరు నాళ్ళ మహోత్సవంలో పాల్గొ ని, చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఎమ్మెల్యే కొండ య్య ప్రత్యేక పూజలు నిర్వ హించారు. తొలుత నిర్వాహ కులు, నాయకులు ఎమ్మెల్యే కొండయ్యకు ఘన స్వాగతం పలికి, మర్యాదపూర్వకంగా ఘనంగా సన్మానించారు.కార్య క్రమంలో రామకృష్ణాపురం గ్రా మ ప్రజలు, తెలుగుదేశం, జన సేన, బిజెపి నాయ కులు, కార్య కర్తలు, అభిమానులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ సంస్కృతిని చాటేందుకు మోటార్ సైకిల్ యాత్ర ప్రశం సనీయం

### మున్సిపల్ కో- ఆప్షన్ సభ్యులు హుమయూన్ కబీర్

### గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన కార్తీక్‌కు ఘన సన్మానం



**చీరాల, జూలై 18,పెన్ పవర్**

దేశ సంస్కృతిని చాటేందుకు, దేశవ్యాప్తంగా, 450 రోజులు, రోజుకు 300 కిలోమీటర్ల చొప్పు న,మోటార్ సైకిల్ యాత్ర చేయ డం ప్రశంసనీయమని, మున్సి పల్ కో- ఆప్షన్ సభ్యులు హు మయూన్ కబీర్ అన్నారు. సుదీర్ఘ మోటార్ సైకిల్ యాత్ర చేసి, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన టి.కార్తీక్ ని కబీర్ అభినందించారు. కార్తీక్ కు చీరాల ప్రముఖులు, అభి మానులతో కలిసి ఘన సన్మా నం చేశారు. ఇంకా ఎన్నో రికా ర్డులు సాధించాలన్న ఆకాంక్ష ను వ్యక్తం చేశారు.

## వృద్ధాశ్రమానికి బియ్యం,నిత్యా వసరాల అందజేత



**చీరాల, జూలై 18,పెన్ పవర్**

చీరాల ఎన్.ఆర్.అండ్ పి.ఎం. హైస్కూల్ వాకర్స్ అసోసియేష న్ ఆధ్వర్యంలో, నిరంతరం చేప డుతున్న సామాజిక సేవా కార్య క్రమాలలో భాగంగా, వాకింగ్ స భ్యులు,చుండూరు వెంకట కోట ఆంజనేయస్వామి పుట్టినరోజు సందర్భంగా,వారి సహకారంతో, కోటయ్య అనాధ వృద్ధాశ్రమాని కి బస్తా బియ్యం, ఇతర నిత్యా వసర వస్తువులను అందజేశా రు. కార్యక్రమంలో అసోసియే షన్ ప్రెసిడెంట్ పోలుదాసు రా మకృష్ణ, సెక్రటరి చారుగుళ్ళ గురుప్రసాద్, అమరా వీరాంజ నేయులు, వంగర పూర్ణచంద్రరా వు, మధుసూధనరావు, గుద్దం టి రమేష్, జగన్మోహనరావు,జి. వై.ప్రసాద్, చెన్న నారాయణ, శ్రీనివాసరావు, నారాయణమూ ర్తి, నాగేశ్వరరావు,ఆశ్రమ నిర్వా హకుడు శ్యాంసుందర్, వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి ప్రాణాలు రక్షించుకోండి

### అవగాహన ర్యాలీ నిర్వహించిన లోకదాల చైర్మన్ ఎం. శోభ







**కావలి పెన్ పవర్ జూలై 19**

కావలి మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయవాదు కార్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ముందుగా స్థానిక కోర్టు దగ్గర నుండి బయలుదేరి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వరకు హెల్మెట్ వాడకం మీద అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లోకదాల చైర్మన్ ఎం. శోభ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ, హెల్మెట్ వాడకం పై అవగాహన కల్పించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ వాడకం వల్ల ప్రాణ రక్షణ మరియు శిరస్సుకు ప్రమాదల భారీన పడకుండా రక్షించుకోవచ్చని, అలాగే ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని లేనియెడల సంబంధిత అధికారులు జరిమానా విధిస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా హెల్మెట్ ధరించుకొని తమ ప్రాణాలను రక్షించుకోవాలని అతి వేగం కూడా ప్రమాదకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జ్ ఈ. సుధాకర్ స్పెషల్ మెజిస్ట్రేట్ పీ. పరుశురాం అడిషనల్ పి .పి రామకృష్ణ ఏ.పీపీ మృదుల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కే.సురేందర్ రెడ్డి, కార్యదర్శి జయప్రకాష్, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు ఎయిడెడ్ మెంబర్ సాయిప్రసాద్ ,ఎం. మాలకొండ రెడ్డి, న్యాయవాదుల గుమస్తాలు కోర్టు సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## మీడియా ప్రతినిధులపై నోరుజారిన విజయ సాయిరెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి షేక్ దరియావలి

విజ్ఞత మరిచి మైకుల ముందు ఏలా పడితే అలా మాట్లాడటం సరికాదు..



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 19**

వైసీపీ నేత, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం పై చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి షేక్ దరియావలీ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన చేస్తు మీడియా సమావేశంలో ఉన్నప్పుడు, లక్షలాది మంది తమను గమనిస్తున్నారని, తన ప్రవర్తన, మాటలు ఏ మాత్రం తేడా ఉన్న ప్రజల్లో చులకన అవుతామన్న ఇంగిత జ్ఞానం మరిచి వ్యవహరించటం గర్హనీయమన్నారు. ఇటువంటి సమయంలో నోరు అదుపులో ఉంచుకొని, హుందాగా వ్యవహరించాల్సింది పోయి నోటికి ఏది వస్తే అలా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. ప్రశ్నించిన వారిపై వ్యక్తిగత విమర్శలు చేయడం గతం నుంచి విజయసాయిరెడ్డికి వస్తున్న ఆనవాయితీ అని, మీడియా ప్రతినిధులపై నోరు పారేసుకున్న ఏ రాజకీయ నాయకుడు కూడా మరీ ఇంతగా దిగజారిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. రాజకీయ నాయకులపై ఆరోపణలు వచ్చినప్పుడు ధైర్యంగా సమాధానం చెప్పాలే గానీ ..., ప్రశ్నించి.. సమాధానం రాబట్టుకోవాలి అనుకున్న జర్నలిస్టులను పేరు పెట్టి మరీ వార్నింగ్ ఇచ్చినట్లు మాట్లాడటం శోచనీయమన్నారు. ప్రశ్నించడం జర్నలిస్టుల హక్కుని, ప్రశ్నించలేనప్పుడు మేమెలా జర్నలిస్టులం అవుతామని ప్రశ్నించారు. మీడియా ప్రతినిధులపై నోరుపారేసుకోవడం అత్యంత నీచం.. హేయమని అభివర్ణించారు. ప్రజాస్వామ్య ప్రభుత్వానికి నాలుగవ పిల్లర్ గా ఉన్న మీడియా ప్రతినిధులమైన జర్నలిస్టులపై మాట్లాడుతున్న తీరు పద్ధతి కాదన్నారు. మీడియా ప్రతినిధులపై నోరుజారిన విజయ సాయిరెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో జర్నలిస్టు సంఘాల రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు అగ్రహజ్వాలలకు గురికాక తప్పదు అని హెచ్చరించారు.

## కొమరోలు, చింతల పల్లె గ్రామ సచివాలయాలకు ఇన్చార్జి కార్యదర్శుల నియామకం

సెలవు పై వెళ్లిన కొమరోలు,

చింతలపల్లె గ్రామ సచివాలయాల కార్యదర్శులు




**కొమరోలు పెన్ పవర్ జూలై 19**

కొమరోలు మండలం కొమరోలు చింతల పల్లె గ్రామ సచివాలయాలకు ఇన్చార్జి కార్యదర్శులు నియమించినట్లుగా కొమరోలు ఎంపీడీవో నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు .కొమరోలు గ్రామ పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న కావడి సురేష్ అనారోగ్యం కారణంగా ఈనెల 1వ తేదీ నుంచి 31 తేదీ వరకు సెలవుపై వెళ్లారు. అలాగే చింతలపల్లి గ్రామ సచివాలయ కార్యదర్శిగా పనిచేస్తున్న రమణమ్మ గత ఏడాది ఆగస్టు 26వ తేదీ నుంచి మెడికల్ లీవ్ పై వెళ్లారు. దీనితో చింతలపల్లి గ్రామ సచివాలయ బాధ్యతలను కొమరోలు గ్రామపంచాయతీ కార్యదర్శి కావడి సురేష్ కుమార్ కు నాతో ఏడాది పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. అయితే కొమరోలు గ్రామపంచాయతీకి రెగ్యులర్ కార్యదర్శి గాను, చింతలపల్లి గ్రామ సచివాలయానికి పూర్తి అదనపు బాధ్యతలతో ఇన్చార్జి కార్యదర్శిగా వ్యవహరిస్తున్న కావడి సురేష్ కుమార్ సెలవుపై వెళ్లడంతో కొమరోలు గ్రామపంచాయతీకి ఇన్చార్జి కార్యదర్శిగా రాజుపాలెం గ్రామ సచివాలయ కార్యదర్శి ఎం తిరుమలరెడ్డికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ నియమించామని, చింతలపల్లె గ్రామ సచివాలయానికి ఇన్చార్జి కార్యదర్శిగా బ్రాహ్మణ పల్లె గ్రామ సచివాలయ కార్యదర్శి టి గణేష్ కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ నియమించినట్లుగా ఎంపీడీవో తెలిపారు. నియమించబడిన ఇన్చార్జి కార్యదర్శులు వెంటనే విధులలో చేరి ,వారి కేటాయించిన బాధ్యతలు స్వీకరించి సమాచారాన్ని తమ కార్యాలయానికి తెలియజేయాలని ఎంపీడీవో కోరారు.

## శ్రీ అమ్మవారికి వెండి పళ్ళెం బహూకరణ

**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జూలై 19**

చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ భగలాముఖి అమ్మవారికి ఆషాఢ మాసం శుక్రవారం సందర్భంగా సోడి పాలెం గ్రామానికి చెందిన శ్రీ చిరసాని వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీ చిరసాని తేజశ్వి దివాకర్ రెడ్డి, కాటేపల్లి కేశవరావు శంకర్ రెడ్డి కిషోర్ రెడ్డి అమ్మగారికి కేజిన్నర వెండితో 1,50,000 విలువ గల వెండి పళ్లాన్ని అమ్మవారికి పూజా కార్యక్రమాలు జరిపించి ఆలయ కార్యనిర్వాణాధికారికి అందజేశారు. దాతలకు ఆలయ మర్యాదలతో వేద ఆశీర్వచనం జరిపించి శేష వస్త్రాన్ని బహుకరించారు.





# బ్రిటీషర్ల గుండెల్లో తూటా.... మంగళ్ పాండే...

భారత ప్రథమ స్వాతంత్ర్య సమరానికి స్ఫూర్తి ప్రదాత. పరాయి పాలనాధికారాన్ని ధిక్కరించి ఉరికంబం ఎక్కిన ధీరోదాత్తుడు, అమరవీరుడు...

బానిసత్వాన్ని పంటి బిగువున భరిస్తూ, తిరుగుబాటుకు తెగించక దుఃఖముతో మగ్గి పోతున్న భరత జాతిని మేల్కొల్పిన పొలికేక, సింహ గర్జన....

జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూపరెడ్డి...



**గిద్దలూరు పెన్ పవర్ జూలై 19**

1857 ముందు కూడా దేశంలో పలు ప్రాంతాల్లో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటాలు జరిగాయి.అయితే అవి ఎక్కువ ప్రాంతాలకు విస్తరించకపోవడం వల్ల బ్రిటిష్ వారు ఆ పోరాటాలను సులభంగా అణచివేశారు.1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటు తర్వాత బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చిందని పి స్వరూపరెడ్డి పేర్కొన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి స్వరూపరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సిపాయిల తిరుగుబాటు లో కొందరు తమ ప్రాణాలని సైతం కోల్పోయారని అందులో మంగళ్ పాండే ఒకరన్నారు. తెల్లదొరలపై యుద్ధాన్ని ప్రకటించిన తొలి స్వాతంత్ర్య సమర యోధుడు మంగళ్ పాండేయని. బ్రిటిష్ వారి పెత్తనానికి తలవొగ్గి వాళ్ళు చేస్తున్న అరాచకాలు, అవమానాలు మౌనంగా భరించిన భారతీయుల ఆలోచనలను స్వేచ్ఛా స్వాతంత్ర్యాల వైపు మళ్లించిన ఘనత మంగళ్ పాండేదేనన్నారు. ... మంగళ్ పాండే 1827 జూలై 19న యూపీలోని నగ్వ గ్రామంలో జన్మించాడు. భారతీయుల్లో బానిసత్వ భావాన్ని పారద్రోలుతూ.. స్వాతంత్ర్య కాంక్షని ఉవ్వెత్తున రగిలించిన తొలి ఉద్యమం 1857 సిపాయిల తిరుగుబాటు అన్నారు. అప్పటి వరకు బ్రిటీష్ పాలకుల అజమాయిషీని భరిస్తూ నివురుగప్పిన నిప్పులా ఉన్న ఉద్యమానికి ఈ తిరుగుబాటు ఊపిరిపోసిందన్నారు. సామాజిక వివక్ష, లెక్కలేనన్ని అవమానాలు, అంగీకరించలేని స్థాయిలో అసమానతలను సైతం పంటిబిగువన భరిస్తూ వచ్చిన భారతీయ సిపాయిలు.. చివరికి తమ మనోభావాలను దెబ్బతీసేందుకు బ్రిటీషర్లు ప్రయత్నించడంతో తిరగబడ్డారన్నారు. ఈ తిరుగుబాటు భారతదేశ స్వాతంత్ర్య పోరాట గతి. రీతినే సమూలంగా మార్చేసిందన్నార్డ్. 1856లోనే రాయల్ కంపెనీ ఎన్‌ఫీల్డ్ తుపాకుల్ని సైన్యంలోకి ప్రవేశపెట్టిందని. వీటిల్లో వినియోగించే తూటాలను సిపాయిలు నోటితో కొరికి అమర్చాల్సి ఉండేదని. కానీ.. ఈ కొరకాల్సిన భాగంలో ఆవు, పంది కొవ్వుని పూశారనే వదంతి అంతటా వ్యాపించిందని. దీంతో ఆవును పవిత్రంగా భావించే హిందువులతో పాటు పందిని అపవిత్రంగా భావించే ముస్లింలు ఈ తుపాకుల వినియోగాన్ని తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. ఫిబ్రవరి 26, 1857న ప్రయోగాత్మకంగా తుపాకుల్ని పరీక్షించాలని బ్రిటీషర్లు ఆదేశించగా.. బారక్‌పూర్‌లోని 19వ దళం సిపాయిలు వ్యతిరేకించారని. దీంతో వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారన్నారు.అందులో పాండే కూడా ఉన్నారని బ్రిటిష్ సైనిక అధికారి బాగ్ పాండేని దూషించాడు. అందుకు ప్రతిగా లెఫ్టినెంట్ బాగ్‌ని మంగళ పాండే కాల్చి చంపేశాడన్నారు. దీంతో క్రమశిక్షణ చర్యల కింద పాండేని 1857 ఏప్రిల్ 8న ఆంగ్లేయులు ఉరి తీశారని పేర్కొన్నారు. అనంతరం 19, 34 పటాలాలను రద్దు చేశారని. అయితే.. ఈ తిరుగుబాటు దావానంలా దేశం మొత్తం వ్యాపించిందన్నారు. దేశంలోని చాలా ప్రాంతాల్లో సిపాయిలు ఆ తూటాలనువినియోగించేందుకు నిరాకరించారని. దీంతో వారిని ఉద్యోగాల్లోంచి తీసేసి.. పదేళ్ల జైలు శిక్ష విధించారనితెలిపారు.2005లో పాండే పై ప్రముఖ హిందీ నటుడు అమీర్ ఖాన్ ఓ సినిమా తీశారని చరిత్రలో పాండే పాత్ర కొద్దిగానే ఉంది కానీ ఆయన రగిలించిన స్ఫూర్తి మిగతా భారతీయులని స్వాతంత్ర ఉద్యమం వైపు నడిపిందని పేర్కొన్నారు నేటి యువతకు ఆయన ఆదర్శ ప్రాయుడన్నారు.



## కర్లపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశన్ని ఎంపీటీసీలు బాయ్ కాట్ చేశారు




**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జూలై 19**

బాపట్ల నియోజకవర్గం లో ని గత పాలుకులు తమ సెగ్మెంట్ లోని అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వకుండా ఆటంకంపరిచరాని ఆరోపణలు చేశారు. ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు కర్లపాలెం మండల కార్యాలయం అవినీతి కి నిలయంగా మారిందన్నారు..ఎంపీటీసీ లకు తెలియకుండా అధికారులు కోట్ల రూపాయలు బిల్లులు పెట్టుక్కుని అవినీతి కి పాల్పడ్డారని ఆరోపణలు చేశారు.క్యాష్ పుస్తకాలు మాకు చూపించాలని అధికారులను డిమాండ్ చేశారు.కర్లపాలెం జగనన్న కాలనీలో పేదలకు అందచేసే ప్లాట్లలో చెరువులోని బురదను మెరక గా వేసి కోట్ల రూపాయలు ప్రభుత్వ సొమ్మును మాజీ ఎమ్మెల్యే తన అనుచారులకు లబ్ధి చేకూర్చారని మండిపడ్డారు. జగనన్న కాలనీ కి తీసుకున్న స్థలాన్ని మంచి నీటి చెరువగా ఏర్పాటు చేస్తున్నామని చెప్పిన గత పాలకుడు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టిని తవ్వడమే కాకుండా బిల్లుల రూపంలో తన అనుచరులకు ప్రభుత్వ ఖజానాన్నే దోచి పెట్టారని గత పాలకుల ను దుయబట్టారు... జగనన్న కాలని అని చెప్పే ప్రభుత్వ స్థలాన్ని పూడ్చుడానికి అంతకు ముందు మంచి నీటి చెరువు కోసం అని తీసుకున్న ప్రభుత్వం స్తలంలో మట్టి తవ్వుకొని అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు కుచ్చుటోపీ పెట్టారు అని దుయ్యబట్టారు. ప్రభుత్వ స్థలాన్ని పూడ్చుడానికి ప్రభుత్వ స్థలాన్నే తవ్వి కోట్లు రూపాయలు బిల్లు లు చేసుకున్న వైనం పై ఎంక్వైరీ వేసి న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వ స్థలాన్ని త్రవ్వుకుంటుంటే చోద్యం చూస్తూ వూరుకున్న అదికారుల మీద చర్యలు తీసుకోవాలని కోరారు. కర్లపాలెం మండలం పెదగోళ్ళ పాలెం సచివాలయంలో పెదలైన దర్జీలకు ఇచ్చే సొమ్ము ను లక్షల్లో కాజేస్తే ఎటువంటి చర్యలు తీసుకున్నారో తెలియ జేస్తే, మండలంలో అలాంటి దోపిడీ అవినీతి మళ్ళీ తిరిగి జరగకుండా ఉండటానికి ఆస్కారం ఉంటుంది అని కోరారు. ప్రజల దాహార్తి తీర్చటానికి గతంలో ఎంపీటీసీ లు చేతి పంపులకు నిధులు ఇవ్వండి మహాప్రభో అని మొఱ్ఱ పెట్టుకుంటుంటే నిధులు లేవని గత పాలకులు మరియు అధికారులు సమాధానం చెప్పారని అధికారులపై మండిపడ్డారు . కర్లపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజల సొమ్ముతో ఏసీ లు అమర్చుకుని విలాసవంతంగా తీర్చిదిద్దుకోవడానికి నిధులు ఎక్కడి నుండి వచ్చాయని అధికారులను ప్రశ్నించారు.. ఎంపీటీసీ లు గా ఎన్నుకున్న ప్రజలకు శిరస్సు వంచి క్షమాపణలు కోరుకుంటునమ్మన్నారు. ఈ మూడు సంవత్సరాల నుండి ఎంపీటీసీ ల ప్రమేయం లేకుండా వాడుకున్న మండల పరిషత్ నిధులకు లెక్కలు చెప్పే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ప్రస్తుత ఎంఎల్ఏ శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారిని విజ్ఞప్తి చేశారు. అవినీతి రహిత బాపట్ల గా చేస్తాను అని శాసన సభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు అనటం ప్రజలు అందరూ స్వాగతించ దగిన విషయం అని ఎంపీటీసీ తాండ్ర తో పాటు సమావేశాన్ని బై కాట్ చేసిన ఎంపీటీసీ లు దొంతిబోయిన లక్ష్మి సాంబ్రాజ్యం, ఆసిఫ్ అలీ, రాతం శెట్టి లక్ష్మణ, చీరాల పద్మావతి, పులుగు సుబ్బా రెడ్డి, గొర్ల కమల, హైమావతి, దిండు నాగ లక్ష్మి లు పేర్కొన్నారు. బాపట్ల జిల్లా కలెక్టర్ ను కూడా త్వరలో కలిసే ఆలోచనలో ఉన్నాము ఎంపీటీసీ లు తెలియ జేశారు.

## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వినుకొండ పర్యటన నేపథ్యంలో అడుగడుగునా భద్రతా ఏర్పాట్లు చేసిన..ఎస్పీ కె.శ్రీనివాసరావు

### పోలీసులతో వాగ్వాదానికి దిగిన వైసీపీ నాయకులు





**పల్నాడు జిల్లా పెన్ పవర్ ప్రతినిధి జూలై 19**

ఈ నెల 17వ తేదీ బుధవారం సాయంత్రం పట్టణంలోని ముండ్లమూరు బస్టాండ్ సెంటల్లో జరిగిన వినుకొండ పట్టణ వైసీపీ యువజన విభాగం నాయకుడు షేక్ రషీద్ ను అతి కిరాతకంగా అత్యంత పాశవికంగా జరిగిన హత్య సంఘటన రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా సంచలనం రేపింది,వైసీపీ యువ నాయకుడు రషీద్ హత్యను మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ చీఫ్ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు, ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం వచ్చిన 45రోజుల్లోనే రాష్ట్రాన్ని రావణకాష్టంగా చేశారని మండిపడ్డారు, వినుకొండ లో తెలుగుదేశం పార్టీ కార్యకర్త జిలాని రషీద్ ను హత్య చేసిన నేపథ్యంలో వైఎస్ జగన్ రషీద్ కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు. శుక్రవారం వినుకొండ కు వచ్చిన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పల్నాడుజిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు పట్టణంలో 400 మంది సిబ్బందితో అడుగడుగునా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు,3 గురు అడిషనల్ ఎస్పీలు,6 గురు డీఎస్పీ లు,15 మంది సిఐ లు,20 మంది ఎస్ఐ ల తోపాటు సిబ్బంది తో పట్టణంలోకి వచ్చే ప్రధాన రహదారుల్లో సిబ్బందితో గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.వైసీపీ అధినేత వినుకొండకు వస్తున్నారని సమాచారం తెలుసుకున్న పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పట్టణానికి చేరుకొని జగన్మోహన్ రెడ్డిని చూసి జైజగన్ అంటూ నినాదాలతో హోరెత్తించారు,నరసరావుపేట రోడ్డులోని ఎన్ఎస్పి కాలనీ వద్ద పోలీసులు అన్ని వాహనాలు పట్టణంలోకి వెళ్ళటానికి అనుమతి లేదని 144 సెక్షన్ అమల్లో ఉందని,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వాహనంతో పాటు మరో 3 వాహనాలకు మాత్రమే అనుమతి ఉందని తెలపడంతో వైసీపీ నాయకులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు ,స్టాప్ బోర్డు లను ప్రక్కకు తోసి అన్ని వాహనాలతో పట్టణంలోకి వెళ్లారు.

## చెంచు గిరిజనులకు దుస్తులు పంపిణీ

**పెద్ద దోర్నాల పెన్ పవర్ జూలై 19**

మండలంలోని పనుకుమడుగుగిరిజన గ్రామంలోసమగ్ర గిరిజనా అబివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పెద్ద దోర్నాల మండలం, పణుకు మడుగు గిరిజనతండ లో నూతన దుస్తులు పంపిణీ మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గా విచ్చేసిన కడప జిల్లా ఎక్స్ ఆర్డినరీ కెప్టెన్ రాముడు మరియు అడ్వకేట్ శ్రీనివాస్ చౌదరి,, రమేష్ రెడ్డి, నాగభూషణం, వెంకటయ్య, మణికంఠ, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా పాల్గొని గిరిజనులకు ఆర్థిక సహాయ సహకారాలు అందించారు. సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ అధ్యక్షులు అనుమాల రవికుమార్ అదే విధంగా ఎన్నో చెంచు గూడెల లో బట్టల పంపిణీ మరియు దాతల సహకారంతోఅన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది, పణుకు మడుగు గూడెం లో సుమారు 100 మంది గిరిజన మహిళలకు మరియు పురుషులకు అదే విధంగా చిన్న పిల్లలకు నూతన దుస్తులు పంపిణీ చేయడం జరిగింది.



## కలెక్టర్ ,జాయింట్ కలెక్టర్ ఎస్పీ. మున్సిపల్ కమిషనర్ లను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన సమాజవాది పార్టీ సభ్యులు









**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జూలై 19**

బాపట్ల జిల్లాకు బదిలీపై వచ్చిన కలెక్టర్ జే వెంకట మురళి జాయింట్ కలెక్టర్ బి సుబ్బారావు సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ తుషార్ డూడి మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ వి గార్లను వారి వారి ఆఫీసులలో శుక్రవారం నాడు సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మేధ శ్రీనివాసరావు సహచర నాయకులతో కలిసి పూల బొకే లు దుశ్యాలు వాలు అందజేసి వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లా అభివృద్ధి పదంలో నడిచే విధంగా విద్యాపరంగా ప్రముఖ కేంద్రంగా విలసిల్లుతున్న బాపట్ల ను ఉపాధి కేంద్రంగా వ్యాప్తి చెందటానికి కృషి చేయవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమాజవాది పార్టీ నాయకులు విలియం బూత్ కళాశాల ప్రిన్సిపల్ దాసరి శ్యామ్ లివింగ్ స్టన్ సీనియర్ అడ్వకేట్ లంబు సాంబయ్య అధ్యాపకులు మోర్ల చిన వెంకటేశ్వరరావు కంద్రూ శరత్ కుమార్ వ్యాపారస్తులు కొమ్మనబోయిన ఫణింద్ర బోయిన సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.